

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

చిత్తూరు
తిరుపతి

బుధవారం | 23 ఏప్రిల్ 2025 | పేజీలు 11


సీనియర్ నాయకులకు పదవులు దక్కని పరిస్థితి
పదవుల విషయంలో ఆచి తూచి అడుగులేస్తున్న అధిష్టానం

# ఊహలకు అందని నామినేటెడ్ పదవులు..?

**పదవులపై కేడర్ నాయకుల ఎప్పుడెప్పుడా అని ఎదురు చూపులు**

**జనసేన, బీజేపీ నాయకులకు పదవులున్నాయా.. లేవా?**

కోరిన పదవి ఇవ్వక ప్రాధాన్యత లేని పదవులతో సరిపెడుతున్న అధిష్టానం



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** ఉమ్మడి చిత్తూరు జిల్లాలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తల్లో ఆశలు ఆవిరై పోతున్నాయి. కూటమి ప్రభుత్వం ఏర్పడి పది నెలలు కావస్తున్నప్పటికీ పార్టీ కోసం కష్టపడ్డ వారికి తగిన పదవులు రాలేదన్న అసంతృప్తి సర్వత్రా వినిపిస్తోంది. సీఎం చంద్రబాబు నాయుడు స్వంత జిల్లాలోనే నేతలకు పదవులు లేక దిక్కులేని పరిస్థితి కనిపిస్తోంది. వైసిపి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు తెగించి పోరాటం చేసిన వారికి ఇప్పుడు కనీసగుర్తింపు కూడా కనిపించడం లేదు. ఇప్పటి వరకు బిఆర్ నాయుడుకి టిటిడి బోర్డు చైర్మన్, అనిమిని రవి నాయుడుకు శాప్ చైర్మన్ పదవులు ఇచ్చారు. ఇవి మాత్రమే కీలకమైన పదవులు అంటున్నారు. తిరుపతి పార్లమెంటు అధ్యక్షుడు నరసింహ యాదవ్‌కు రాష్ట్ర యాదవ కార్పోరేషన్ చైర్మన్ పదవి ఇచ్చారు. ఇన్నాళ్లు పార్టీకి కష్టపడి పనిచేసిన తనకు ఒక కుల కార్పోరేషన్ చైర్మన్ పదవి ఇవ్వడం ఏమిటన్న అసంతృప్తి ఆయనలో కనిపిస్తోంది. చిత్తూరు పార్లమెంటు అధ్యక్షుడు సిఆర్ రాజన్‌కు వన్నెకుల క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ పదవి కట్టబెట్టారు. తిరుపతికి చెందిన డాక్టర్ సదాశివంకు నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ పదవి ఇచ్చారు. అయితే లోకేష్ సన్నిహితుడు అయిన విజయ కుమార్ కు ప్రాధాన్యత ఉన్న బయోడైవర్సిటీబోర్డు చైర్మన్ పదవి ఇచ్చారు. కుప్పంకు చెందిన మునిరత్నంకు ఆర్టీసీ వైస్ చైర్మన్ పదవి ఇచ్చారు. ఇంకా కొందరికి కంటి తుడుపు చర్యగా రాష్ట్ర స్థాయి డైరెక్టర్ పదవులు ఇచ్చారు. ఇక తిరుపతి ఇంచార్జి సుగుణమ్మ పరిస్తితి అయితే మరీ దారుణంగా తయారు అయ్యింది. ఆమె తిరుపతి ఎమ్మెల్యేగా పని చేసి ఒక సారి ఓటమి పాలైనప్పటికీ పార్టీ

మిగతా 2లో

అధికారుల అండాదండ...

# అక్రమంగా కలప నరికివేత

**అడ్డుకున్న గ్రామస్తులు... అధికారుల నిర్లక్ష్యం**

**గూడూరు, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ చెరువలో కలపను అక్రమంగా నరికుతున్నా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. గూడూరుమండలపరిధిలోని విందూరు గ్రామ పంచాయతీకి చెందిన చెరువులో దొంగలు పడి కోట్ల రూపాయల విలువ చేసే నల్ల తుమ్మ కలపను అక్రమంగా తరలిస్తున్నారు. పుష్పాను తలపించేలా ఇష్టా రాజ్యాంగా నల్ల తుమ్మ కలపను అక్రమంగా తరలిస్తున్నా పంచాయతీ, ఇరిగేషన్ శాఖ అధికారులు పట్టీ పట్టనట్లు నిర్లక్ష్య ధోరణిలో వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. పంచాయతీ శాఖ అధికారులు పంచాయతీకి ఆదాయం రాబట్టుకునేందుకు సాధారణంగా ఎక్కడైనా చెరువులో చేపల వేలం, కలపను వేలం ద్వారా నిర్వహిస్తారు. అవేమి చేయకుండానే అక్రమంగా పుష్పాలు నల్లతుమ్మ కర్రను తరలిస్తున్న అధికారులు పట్టీ పట్టనట్టుగా వ్యవహరించడం పలు విమర్శలకు వ్యక్తం అవుతున్నాయి. అక్రమంగా నరికిన కలపను రెండు లారీలతో గ్రామ మధ్యలో వెళుతుండగా గుర్తించిన గ్రామస్తులు నిలదీశారు. అనంతరం గ్రామస్తులు చెరువు వద్దకు వెళ్లి నిలదీశారు. గ్రాస్తులను కూడ

మిగతా 2లో



# పోషణ్ పక్వాడను పట్టిషంగా అమలు చేయాలి

**అనీమియా నివారణ దిశగా కృషి చేయాలి**

**అప్పుడే పుట్టిన పిల్లలనుంచి ఎదిగే పిల్లలు వరకు పోషకాహారాన్ని ఎలా అందించాలో అవగాహన కల్పించిన జిల్లా కలెక్టర్**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** పిల్లలు, యుక్త వయసు పిల్లలు, గర్భిణీలు, పాలిచ్చే తల్లుల పోషకాహార స్థితిని ఎప్పటికప్పుడు సరిచూసుకొని పోషకాహార లోపం లేకుండా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ తెలిపారు. మంగళవారం స్థానిక కలెక్టర్‌లోని సమావేశ మందిరంలో మహిళాభివృద్ధి శిశుసంక్షేమశాఖ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు (7వ పౌష్టి కాహార పక్షోత్సవం) పోషణ్ పక్వాడపై జిల్లా స్థాయి కన్వర్జెన్స్ సమావేశంకు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు, పిల్లలు, ఎత్తు వయసు పిల్లలలో పోషకాహార లోపాన్ని అధిగమించేందుకు సంబంధిత శాఖ అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. ఏప్రిల్ ఎనిమిదవ తేదీ నుంచి 22వ వరకు మహిళా శిశు సంక్షేమ శాఖ సంబంధిత లైన్ డిపార్ట్మెంట్ వారితో కలిసి జిల్లా వ్యాప్తంగా చక్కగా పోషణకు సంబంధించిన 14 రోజులు కార్యక్రమాలను నిర్వహించామన్నారు. గర్భవతులు, పాలిచ్చేతల్లులు, యుక్త వయసు పిల్లలతో అనుసంధానమవ్వాలని లేకపోతే తక్కువ బరువుతో పిల్లలు పుట్టడం, కౌమారదశ బాలికలలో రక్తహీనతతో



మిగతా 8లో

# చిలమత్తూరు వాసి ఐఎఫ్ఎస్‌కి ఎంపిక



**గూడూరు, మేజర్‌న్యూస్:** చిలమత్తూరుకు చెందిన నెల్లూరు సాయితేజ ఐఎఫ్ఎస్‌కు ఎంపికైయ్యారు. 2023-24 సంవత్సరంలో జరిపిన సివిల్స్ ఎంపికలో మొదటి దఫా 558 ర్యాంకు సాధించి ఐఫ్ఎస్‌కు ఎంపికై

మిగతా 8లో

# సృష్టిలో విలువైన వస్తువులు పుస్తకాలే

**నేడు ప్రపంచ పుస్తక దినోత్సవం**

**పలమనేరు, మేజర్‌న్యూస్:** మనిషి జీవితాన్ని మలుపు తిప్పటంలో పుస్తకాలపాత్ర చాలా ముఖ్యమైనది. విజ్ఞానం, వినోదం, వ్యక్తిత్వ వికాసం, మంచి చెడు విచక్షణ, సహానుభూతి, సహనం, తార్కికత, సామాజిక అవగాహన, భాషానైపుణ్యం మొదలైనవన్నీ మనకు పుస్తకాలు చదవడం వల్ల మాత్రమే కలుగుతాయి. ఇంతటి విశిష్టత కలిగిన పుస్తకాలను విద్యార్థిదశ నుంచి చదివే అలవాటును పెంపొందిస్తే విలువలతో కూడిన జ్ఞాన సమాజం ఏర్పడుతుందని భావించిన తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి అధ్యక్షకార్యదర్శులు పైనేని తులసీనాథంనాయుడు పుష్ప దంపతులు ఒకరి జీతాన్ని మొత్తం తెలుగు భాషా రక్షణకు అందులో ముఖ్యంగా పుస్తకాల పంపిణీకి వెచ్చిస్తున్నారు. పుష్కరకాలంగా పుస్తకాల పంపిణీ కార్యక్రమాలను నిరంతరాయంగా కొనసాగిస్తూ అందరి మన్ననలను పొందుతున్నారు. ఇప్పటి వరకు ఒక లక్ష డెబ్బై వేల పుస్తకాలను పంచిపెట్టి ప్రత్యేక

మిగతా 8లో



## అధికారుల అండాదండ... అక్రమంగా కలప నరికివేత

(మొదటిపేజీ తరువాయి)

పట్టించుకోకుండా మా ఇష్టం ఏమైనా చేస్తాం అనే ధోరణిలో కూలీలతో కలపను నరికిస్తూనే ఉన్నట్లు తెల్సింది. దీనిపై గూడూరు పంచాయతీ అధికారులను వివరణ కోరగా గ్రామస్తుల ఫిర్యాదు మేరకు అక్రమంగా కలప నరకివేతను అడ్డుకున్నట్లు తెలిపారు. అయితే గ్రామస్తులు మాత్రం చెరువలో కలపను వేలం నిర్వహిస్తే పంచాయతీకి నిధులు సమాకూరు తాయని అవసరమైన పనులు చేసుకునేందుకు అవకావం ఉంటుందని ఉన్నతాధికారులు చర్యలు తీసుకుంటారని ఎదురుచూస్తున్నారు.

## వేసవి శిక్షణ తరగతులు ప్రారంభం

**పలమనేరు, మేజర్‌న్యూస్:** స్థానిక గ్రంథాలయంలో రాష్ట్ర ప్రభుత్వపౌర గ్రంధాలయల ఆధ్వర్యంలో ఏప్రిల్ 28 నుండి జూన్ 6 వరకు విద్యార్థులకు కథలు, చిత్రలేఖనం, స్పోకెన్ ఇంగ్లీష్,చెస్, క్యారమ్స్, జీకే, పేపర్ క్రాఫ్ట్,క్విజ్ మొదలైన అంశాలపై విద్యార్థులకు నైపుణ్యం కలిగినటువంటి వ్యక్తుల ద్వారా శిక్షణా తరగతులు నిర్వహించి విద్యార్థినీ విద్యార్థులలోని ప్రతిభను వెలికి తీసుకురావడానికి ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తున్నది. గ్రంథాలయాలలోని వివిధ రకాల పుస్తకాల విజ్ఞానాన్ని ప్రతి విద్యార్థిని, విద్యార్థులకు, నిరుద్యోగులు, పాఠకులు ఉపయోగించుకోవాలి. ముఖ్యంగా పాఠశాల విద్యార్థిని విద్యార్థులు ఈ శిక్షణ తరగతులకు విచ్చేసి వాటి ద్వారా ప్రయోజనం పొందాలని గ్రంథాలయ అధికారి హేమకుమార్ తెలిపారు.



## ఉచిత వైద్య సేవలు సద్వినియోగం చేసుకోండి

**గుడిపాల, మేజర్‌న్యూస్:** పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని డాక్టర్ రష్మిత తెలిపారు. మంగళవారం తిమ్మయ్య పల్లి గ్రామంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. డాక్టర్ రష్మిత మాట్లాడుత ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వంచేపట్టిన కార్యక్రమం ఉచిత వైద్య సేవకార్యక్రమం. ఈ కార్యక్రమం ద్వారా ప్రతి గ్రామానికి ప్రతి గడప గడపకు వైద్యుల పర్యవేక్షణలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి ప్రతి రోగులకు ఉచితవైద్య పరీక్షలు అందించడం జరుగుతుందని డాక్టర్ రశ్మిత తెలిపారు. గర్భవతులు మంచి పౌష్టికాహారాన్ని తీసుకుంటే పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంవంతంగా ఉంటారని గర్భవతులకు డాక్టర్ రష్మిత తెలిపారు. శరీరంలో ఎటువంటి జబ్బు సంభవిస్తే దగ్గరలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరీక్షలు చేయించుకోవాలని రోగులకు సూచించారు. బిపి, షుగర్,థైరాయిడ్, వంటి రోగులకు పరీక్షలు నిర్వహించి వైద్యుల సలహాల ద్వారా, మందులు సక్రమంగా వాడితే వాటిని జయించవచ్చని డాక్టర్ తెలిపారు. నడవలేని పరిస్థితిలో తమ ఇంటి వద్దనే వైద్యం అందించడం జరుగుతుందని డాక్టర్ రష్మిత తెలిపారు. వేసవికాలంలో ఎక్కువ నీరు తాగాలని ప్రజలకు సూచించారు. తిమ్మయ్య పల్లి గ్రామంలో ఓపి ద్వారా 70 మంది నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రష్మిత, శ్రీలక్ష్మి, సరళ, శిల్ప, సరిత, శివగామి, కిరణ్ కుమారి, 104 సిబ్బంది ప్రవీణ పాల్గొన్నారు.



## విద్యార్థులచే ధరిత్రి దినోత్సవం

**గూడూరు, మేజర్‌న్యూస్:** గూడూరు పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో దారిత్రీ దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. క్రీడా పోటీల్లో రాష్ట్ర, జాతీయస్థాయిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను సన్మానించి, ప్రోత్సాహ నగదు బహుమతులతో పాటు తల్లిదండ్రులకు అందజేశారు. అనంతరం విద్యార్థులను ప్రోత్సహించిన పాఠశాల హెచ్ఎంను, పీడీలను ఘనంగా సన్మానించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా విచ్చేసిన సీనియర్ రొటేరెన్స్ శ్రీకంటి రామ్మోహనరావు, ఎల్లసిరి గోపాలరెడ్డిలు మాట్లాడుతూ విద్యతోపాటు క్రీడల్లోనూ ప్రతిభను కనబరచాలని, ప్రభుత్వ పాఠశాలలోనే చదివి, ఈ స్థాయిలోకి వచ్చి పేద విద్యార్థులకు సాయం అందించడం ఎంతో సంతోషంగా ఉందని, క్రీడాకారులకు ఆర్థికసాయం అందించి ప్రోత్సహించడంలో ఎప్పుడూ ముందుంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఇఓ సనత్ కుమార్, బాలుర, బాలికల ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మాధవి లక్ష్మి, భారతి, పిడి విజయలక్ష్మి, శివప్రసాద్ పాల్గొన్నారు.



## నేడు ఎమ్మెల్యేచే ప్రజా సమస్యల పరిష్కార వేదిక

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని పెరుమాళ్ళపల్లిలో బుధవారం మధ్యాహ్నం గంగాధర నెల్లూరు శాసనసభ్యులు డాక్టర్ వి ఎం థామస్ చే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించనున్నట్లు వెదురుకుప్పం ఎంపీడీఓ పురుషోత్తం తెలిపారు. బుధవారం ఉదయం 11 గంటలకు తిరుపతి ఇంటర్నేషనల్ హెూటల్లో జరుగు ఓ కార్యక్రమానికి హాజరై, మధ్యాహ్నం పెరుమాళ్ళపల్లిలో జరిగే కర్మ క్రియలకు హాజరుకానున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ తెలిపారు.



# ఊహలకు అందని నామినేటెడ్ పదవులు...?

(మొదటిపేజీ తరువాయి)

కోసం ఇప్పటికీ పనిచేస్తున్నారు. గత ఎన్నికల్లో టికెట్టునే త్యాగం చేశారు. అయినా ఆమె ఆఖరికి ఉనికి చాటుకునే స్థితిలో ఉన్నారు. పార్టీ ఏర్పడి నప్పటి నుంచి వివిధ స్థాయిల్లో పార్టీకి సేవలు అందిస్తున్న రాష్ట్ర కార్యదర్శి సూరా సుధాకర్ రెడ్డికి ఇప్పటి వరకు తగిన గుర్తింపు దొరకలేదు. మాజీ ఎమ్మెల్యే – మబ్బు రామిరెడ్డి కుమారుడు రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి మబ్బు దేవ నారాయణ రెడ్డి, తిరుపతి టౌన్ బ్యాంకు మాజీ అధ్యక్షుడు పులిగోరు మురళీ కృష్ణా రెడ్డి, బుల్లెట్ రమణ, దంపూరి భాస్కర్, కోడూరు బాల సుబ్రమణ్యం, తదితర నేతలు పదవుల కోసం ఎదురు చూపు చూస్తున్నారు. అయితే తిరుపతిలో ఇటీవల వైసిపి నుంచి వచ్చిన కార్పోరేటర్లకు ఉన్న గౌరవం కూడా టిడిపి సీనియర్లకు దక్కడం లేదన్న వాస్తవాలు కనిపిస్తోంది. మాజీ ఎమ్మెల్యేలు సి కె బాబు, ఎఎస్ మనోహర్, ఎస్‌సివి నాయుడుకి తగిన గుర్తింపు లేదు పెద్దిరెడ్డి రామచంద్రపై పోటీ చేసి ఓటమి పాలైన చల్లా కు చెప్పుకో తగ్గ గుర్తింపు లేదు చిత్తూరుకు చెందిన దొరబాబు, జయప్రకాశ్ చౌదరి, సురేంద్ర నాయుడు, చిట్టిబాబు నాయుడు పార్టీ చూపిస్తున్న తీరుపట్ల అసంతృప్తితో ఉన్నారు. సత్యవేడు మాజీ ఇంచార్జి హెలెన్ రాష్ట్ర స్థాయి పదవిని ఆశిస్తున్నారు. శ్రీకాళహస్తి, కాణిపాకం, బోయకొండ గంగమ్మ ఆలయాల పాలక మండళ్ల కోసం పలువురు నేతలు క్యూ కడుతున్నారు. చిత్తూరు జిల్లా కేంద్ర సహకారబ్యాంకు చైర్మన్ పదవికి పలువురు పోటీ పడుతున్నారు. ఇదిలా ఉండగా త్వరలో రాష్ట్ర స్థాయి కార్పోరేషన్ చైర్మన్, ఆలయాల పాలక మండలి పదవులు ఏర్పాటు చేస్తారని అంటున్నారు. అందులో ఎంతమంది నేతలకు అదృష్టం వరిస్తుందో వేచి చూడాలి మరీ?

# ఆక్రమణదారుల నుండి మా స్థలాన్ని కాపాడండి

**ఆక్రమణదారులకు కొమ్ము కాస్తున్న పంచాయతీ సెక్రటరీ, వీఆర్వో...**
**కలెక్టర్‌కు విన్నవించిన రిటైర్డ్ పోలీస్**

**తిరుపతి ప్రెస్‌క్లబ్ మేజర్‌న్యూస్:** లక్షలాది రూపాయలు విలువ మా భూమిని కొందరు గ్రామస్తులు కాజేయాలని చూస్తున్నారని, వారికి గ్రామపంచాయతీ సెక్రటరీ, వీఆర్వో కొమ్ము కాస్తూ నిర్లక్ష్యపు సమాధానం చెబుతున్నారని రిటైర్డ్ పోలీస్, ఆ స్థల యజమాని రామచంద్ర రాజు తెలిపారు. రామచంద్ర రాజు జిల్లా కలెక్టర్ ను కలసి తనకు జరిగిన అన్యాయాన్ని పూర్తి నివేదికలను ఆయనకు అందజేశారు. అనంతరం రామ చంద్రరాజు మీడియాతో మాట్లాడుతూ గ్రామానికి చెందిన వారని, అయితే ఉద్యోగరీత్యా తిరుపతిలో పోలీసు డ్యూటీలు చేస్తూ పదవీ విరమణ పొందానన్నా రు. అనంతరం సొంత గ్రామంలో ఇల్లు నిర్మించుకునేందుకు మా తాతలు మా తండ్రి నుండి సంభవించిన స్థలంలో ఉన్న పాత ఇంటిని తొలగించి కొత్త ఇంటి నిర్మాణము చేపట్టేందుకు ప్రయత్నించానన్నారు. అయితే మా స్థలం దక్షిణమున ఉన్న డి ఓబుల్ రాజు కుమారులైన సుబ్రహ్మణ్యం రాజు, కృష్ణంరాజు మరి కొంతమంది కలిసి మా స్థలాన్ని ఆక్రమించే చేసి ఇల్లు నిర్మించుకోకుండా అడ్డుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉంటాను 2024వ సంవత్సరంలో పిచ్చాటూరు మండల తాసిల్దార్ కు, పంచాయతీ సెక్రటరీ, ఎంపీడీవోలకు తనకు జరిగిన అన్యాయాన్ని ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. అప్పట్లో పంచాయతీ సెక్రటరీ, స్థానిక పోలీసులు, మండల సర్వేలు వచ్చి మా స్థలాన్ని పరిశీలించి పక్కనున్న వారితో లాలూచీపడి తనను రాజు కావాలని పురమాయించారు. తహసీల్దారు సమక్షంలో రాజీ పడటానికి ఒప్పుకోవడం జరిగిందని చెప్పారు. అనంతరం 15 రోజుల తర్వాత తన స్థలానికి ఫెన్సింగ్ వేసేందుకు కావలసిన మెటీరియల్ తన స్థలములో దింపుకున్నానని, ఫెన్సింగ్ వెయ్యనీకుండా సుబ్ర హ్మణ్యం రాజు, కృష్ణంరాజు అడ్డుకున్నారని పేర్కొన్నారు. తన ఇంటికి స్థలానికి సంబంధించిన పూర్తి డాక్యుమెంట్లను పంచాయతీ సెక్రెటరీ ఇచ్చినప్పటికీ పక్కవారితో పంచాయతీ సెక్రెటరీ లాలూచీ పడటంతో రాజీ చేసుకోవాలని తనపై ఒత్తిడి తెచ్చారని పేర్కొన్నారు. భవిష్యత్తులో నా స్థలంలో ఇంటి నిర్మాణం చేపడితే అక్కడ ఏదైనా లా అండ్ ఆర్డర్ ప్రాబ్లం వచ్చే అవకాశం ఉన్నందున అధికారులు సహృదయంతో ఒక నిర్ణయం తీసుకొని తనకు న్యాయం చేయాలని రామ చంద్ర రాజు కోరారు. కానీ వారంతా న్యాయం చేయకపోవడంతో గత ఏడాది సెప్టెంబర్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే పిటిషన్ ఇవ్వడం జరిగిందన్నారు. అయితే ఇప్పుడు ఆ స్థలములో ఆక్రమణదారులు సెప్టిక్ ట్యాంకు కోసం రెండు గుంతలను తవ్వారని చెప్పారు. ఈ స్థల వివాదం పై హైకోర్టును ఆశ్రయించడం జరిగిందన్నారు. కావున జిల్లా ఉన్నతాధికారులు, మండల తాసిల్దార్, ఇతర అధికారులు చొరవ తీసుకొని తనకు న్యాయం జరిగేలా చూడాలని ఆయన కోరారు.



## ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ నూతన కార్యవర్గం ఎంపిక

**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** ఎస్వి వైద్య కళాశాలలో ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ నూతన కార్యవర్గసమావేశం మంగళవారం జరిగింది. అధ్యక్షులు వీర కిరణ్ అధ్యక్షతన జిల్లా సర్వ సభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏటుకూరి. గిరి బాబు, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.బాలరాజు నాయుడు, ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ తిరుపతి జిల్లా నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ నూతన కార్యవర్గంలో తిరుపతి జిల్లా యూనియన్ గౌరవ అధ్యక్షులు కేసీ సుబ్రహ్మణ్యం. గౌరవ సలహాదారులు ఏ రాధాకృష్ణ. తిరుపతి జిల్లా అధ్యక్షులుగా వీర కిరణ్, తిరుపతి జిల్లా సెక్రటరీ ఈ.అన్నాదురై, కోశాధికారి టీవీ.లోకనాథంను ఎన్నుకోవడం జరిగినది. తిరుపతి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లలితమ్మ, హెడ్ నర్స్, ఉపాధ్యక్షులువాసుదేవ బట్, ఏ రాజ్య లక్ష్మి, ఏకేశ్వర్ రెడ్డి, జాయింట్ సెక్రెటరీ లు,బిల్వ కుమారి, ఆస్థాన బేగం, మొహిదీన్‌తో పాటు మొత్తం 11 మంది జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేటుకూరి గిరిబాబు మాట్లాడుతూ మెడికల్ అండ్ హెల్త్ ఉద్యోగస్తుల సమస్యలపైనా, నూతన పిఆర్సి కమిటీ ఏర్పాటు చేయాలని కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్‌ని రెగ్యులర్ చేయాలని కాంట్రాక్టు ఉద్యోగులకు సర్వీస్ అనుసరించి ఇంక్రిమెంట్స్ ఇవ్వాలని అలాగే పది సంవత్సరాలు పైబడి సీనియర్స్ ఉన్నటువంటి కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ వాళ్ళని రెగ్యులర్ చేయాలని లేని పక్షంలో ఔట్ సోర్సింగ్ వారిని కాంట్రాక్ట్ బేసిస్‌లో తీసుకోవాలని సమాన పనికి సమాన వేతనం కల్పించాలని మెడికల్ హెల్త్ విభాగంలో కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ వ్యవస్థని రద్దుపరిచి అందరిని రెగ్యులైజేషన్ చేయాలని ఔట్ సోర్సింగ్ వారికి 35 రోజులు సాధారణ సెలవులు మంజూరు చేయాలి అని కోరారు. తిరుపతి జిల్లా అధ్యక్షులు, కార్యదర్శి మాట్లాడుతూ జిల్లా లోని వైద్య ఉద్యోగులు సమస్యలపై తక్షణమే స్పందిస్తామని తిరుపతి జిల్లాలో మెడికల్ ఎంప్లాయిస్ అందరినీ కలుపుకొని సమస్యలు పరిస్కారం కొరకు కార్యచరణలు రూపొందించుకొని పోరాడుతామని యూనియన్ బలోపేతం చేస్తామన్నారు. ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్‌కి 35రోజులు సాధారణ లీవులు మంజూరు చేయాలని వీక్లీ ఆఫ్ కల్పించాలని కోరడమైనది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జనరల్ సెక్రెటరీ గిరిబాబు వర్కింగ్ ప్రెసిడెంట్ బాలరాజు నాయుడు, కేసీ సుబ్రహ్మణ్యం, రాజ్యలక్ష్మి, లోకేష్‌నాయుడు, మురళి, బిల్వకుమారి, నాగమణి, పాల్గొన్నారు.



## కోగిలి వడ్డీకండ్రిగలో పోషణ్ పక్వాడ్

**చిట్టమూరు, మేజర్‌న్యూస్:** ఐసిడిఎస్ ఆధ్వర్యంలో చిట్టమూరు మండలంలోని కోగిలి వడ్డీకండ్రిగలో పోషణ్ పక్వాడ్ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. కోట సిడిపిఓ మునుకుమారి అధ్యక్షతన సూపర్ వైజర్ పద్మ, తల్లులు, బాలింతలు, గర్భవతులతో కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి, అవగాహన కల్పించారు. పోషకాహార లోపాన్ని తగ్గించడానికి, పోషకాహార ఫలితాలను మెరుగుపరచడానికి పోషన్ పక్వాడ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మానవ జీవితంలో మొదటి 1,000 రోజులపై ప్రాధాన్యత, పోషకాహార లోపాన్ని సమర్ధవంతంగా నిర్వహించడంపై పలు సూచనలు, సలహాలు అందజేశారు. పుట్టిన ప్రతి బిడ్డకు 2 సంవత్సరాల వరకు 85 శాతం మెదడు అభివృద్ధి చెందే క్రమంలో తల్లులు, కుటుంబం, సమాజం నుంచి మంచి అవగాహన వచ్చే విధంగా వ్యవహరించాల్సిన తీరును గూర్చి వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పాఠశాల ఉపాధ్యాయులు, కోగిలి సెక్టార్ పరిధిలోని అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.



## వేద లేఅవుట్ లాంచింగ్‌కు విచ్చేస్తున్న సినీ రచయిత చంద్రబోస్

**వాకాడు, మేజర్‌న్యూస్:** వాకాడులో శ్రేయ ఇన్ఫ్రా డెవలపర్స్ వారు ఏర్పాటు వేద లేఅవుట్ మెగా లాంచింగ్ కార్యక్రమానికి బుధ వారం ఆస్కార్ గ్రహీత సినీ పాటల రచయిత చంద్ర బోస్ ముఖ్య అతిథిగా శ్రేయ ఇంఫ్రా డెవలపర్స్ చైర్మన్ కె బాబు ఆగస్టస్ తెలిపారు అలాగే చంద్రబోస్ తోపాటు కన్నడ, తెలుగు సినీ నటులు ప్రియా హెగ్డే, ప్రియాంక జైన్, అనైనా నాగేళ్ల హాజరవుతారన్నారు. ప్రతి ఒక్కరూ హాజరవ్వాలన్నారు. మనుబోలు, గూడూరులలో కూడా మెగా ఈవెంట్‌లో నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి రమణారెడ్డి, కాంట్రాక్టర్ కోదండరామిరెడ్డి, మార్కెటింగ్ సిబ్బంది మేనేజర్లు పాల్గొన్నారు.



## పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత: డీఎల్పీఓ

### ఎల్లసిరిలో చెత్త సేకరణపై ఇంటింటి ప్రచారం

**చిట్టమూరు మేజర్‌న్యూస్:** పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యతని డీఎల్పిఓ వెంకట రమణ అన్నారు. మంగళవారం చిట్టమూరు మండలం యల్లసిరి ఎగువ గిరిజన కాలనీలో చెత్త సేకరణపై ఇంటింటికి వెళ్లి అవగాహన కార్యక్ర మాన్ని నిర్వహించారు.గ్రామంలో చెత్త నుండి సంపద కేంద్రం పని చేస్తోందని చెత్తను అక్కడికి చేర వేసే విధంగా ఏర్పాట్లు చేశామని ఇంటింటికి తిరిగి తడి, పొడి చెత్తను తీసుకెళ్లి సంపద కేంద్రంలో వేసి,అక్కడ సేంద్రీయ ఎరువు తయారవుతుందని దానిపై అవగాహన కల్పించారు. గ్రామ ప్రజలందరు చెత్తను రోడ్ల ప్రక్కన కాలువలో వేయకుండా ఇంటి వద్దనే తడి, పొడి చెత్తగా వేరు చేసుకుని పంచాయతీ నుండి వచ్చే క్లాప్ మిత్రలకు ఇవ్వాలని తెలిపారు. తద్వారా మన వీధి శుభ్రంగా వుంటుంది. మన గ్రామం కూడా శుభ్రంగా వుంటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోందన్న డిఎల్పిఓ స్వచ్ఛ ఎల్లసిరి స్వచ్ఛ ఎగువ గిరిజన కాలనీగా మన గ్రామాన్ని కూడా మార్చుకొనుటకు ప్రజలందరు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్పి రవి, పంచాయతీ కార్యదర్శి ధనలక్ష్మి, సిబ్బంది వీరయ్య పాల్గొన్నారు.



## మండల ప్రధాన వైసిపి కార్యదర్శిగా గోపి చౌదరి

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** వైసిపి మండల ప్రధాన కార్యదర్శిగా ఎన్ ఆర్ కమ్మపల్లి



గ్రామానికి చెందిన నాదెండ్ల గోపి చౌదరిని మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు చంద్రగిరి నియోజకవర్గ ఇన్చార్జ్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి నియామక ఉత్తర్వులను అందజేశారు. ఆయన మాట్లాడుతూ రామచంద్రాపురం విలేకరులతో మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి పదవి రావడానికి సహకరించిన నాయకులకు కార్యకర్తలకు శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ కార్యకర్తలతో కలిసికట్టుగా పార్టీ అభివృద్ధికి తన శక్తి సామర్థ్యాల మేరకు పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి విభాగ వైసిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఓబుల్ రెడ్డి, మోహన్ రెడ్డి తదితరులు ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సప్తగిరుల ప్రదక్షిణ ప్రారంభం

**తిరుపతి, మేజర్‌న్యూస్:** తిరుపతిలో మంత్ర పీఠాధిపతి స్వామి నరసింహ సింహాయజులు ఆధ్వర్యంలో ప్రారంభమైన ఈ కార్యక్రమానికి ముఖ్యఅధితిగా మాజీ కేంద్ర మంత్రి ప్రస్తుత కేంద్ర పార్లమెంటరీ ఎస్సీ, ఎస్టీ స్టాండింగ్ కమిటీ చైర్మన్ ఫగ్గన్ సింగ్ కులస్థి ఎంపీ టీటీడీ బోర్డుసభ్యులు భానుప్రకాష్ రెడ్డి ఐఎంఎ జాతీయ ఉపాధ్యక్షులు, ప్రముఖ రేడియోలాజిస్ట్ డాక్టర్ దగ్గుమాటి శ్రీహరిరావు, బీజేపీ జిల్లా సాంస్కృతిక మండలి అధ్యక్షులు గుండాల గోపీనాథ్ రెడ్డి స్వామీజీలు పట్టణ ప్రముఖులు, అలాగే కార్యనిర్వాహకులు సీ.ఆదినారాయణ పి.సచ్చిదానంద, ఎం.హనుమంతు నాయక్ పాల్గొన్నారు. ఈ ప్రదక్షణ తిరుపతి అలిపిరి నందు ప్రారంభించి భాకరాపేట, రాయచోటి రాజంపేట నుంచి తిరుపతి కపిల తీర్థం దర్శనానంతరం కొండ హారతితో ముగుస్తుంది.



## తల్లీ బిడ్డల ఆరోగ్యంలో జాగ్రత్తలు అవసరం

**గూడూరు, మేజర్‌న్యూస్:** వేసవి కాలంలో తల్లి బిడ్డల ఆరోగ్యంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఐసిడిఎస్ సిడిపిఓ మెహబూబి పేర్కొన్నారు. మంగళవారం గూడూరు మండల పరిధిలోని విందూరు గిరిజన కాలనీ అంగన్వాడీ కేంద్రంలో పోషణ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సి.డి.పి.వో మాట్లాడుతూ ఆకు కూరలు కాయగూరలు తృణధాన్యాలు తినడం వల్ల కలిగే లాభాలను, వ్యక్తిగత శుభ్రత, పరిసరాల శుభ్రత, గురించి వివరించింది. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని నీరు ఎక్కువగా తాగాలని, పసి బిడ్డలకు నీళ్లు తాగిస్తూ ఉండాలని, మన శరీరంలో నీటి సాంద్రత తగ్గకుండా చూసుకోవాలని, తల్లులకు కిశోర బాలికలకు వివరించారు. గర్భం దాల్చిన రోజు నుంచి 1000 రోజులు వరకు తీసుకోవల్సిన జాగ్రత్తలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ హైమావతి , జడ్పీహెచ్ స్కూల్ టీచర్స్ ప్రవీణ్ సురేష్, అంగన్వాడి టీచర్ కోటేశ్వరి, స్వర్ణ లత, తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా చిల్లకూరు ఎస్‌టి కాలనీలో నిర్వహించిన కార్యక్రమంలో సూపర్‌వైజర్ రేణుకమ్మ అంగన్‌వాడి కార్యకర్తలు ఇంద్రావతి, కమల, సుజాత, ప్రసన్న, అలేఖ్య, సహాయకులు సుబ్బమ్మ, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంచాలి :ఉప విద్యాశాఖాధికారి

**చిల్లకూరు, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంచాలని గూడూరు ఉప విద్యాశాఖాధికారి సనత్ కుమార్ కోరారు. మంగళవారం చిల్లకూరు మండల పరిధిలోని పాలిచెర్ల వారి పాళెం ఉన్నత పాఠశాలలో జరిగిన వార్షికోత్సవంలో ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వార్షికోత్సవాలు వలన విద్యార్థులలో దాగిన కళలను వెలికి తీయవచ్చును న్నారు. ప్రభుత్వం పాఠశాలల అభివృద్ధికి అనేక రకాల చర్యలు తీసు కొంటున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతంతోనే పేద వర్గాలకు నాణ్యమైన విద్యను అందించగలమన్నారు. మండల విద్యాశాఖ అధికారి రవూఫ్ మాట్లాడుతూ వార్షికోత్స వాలు నిర్వహణతో విద్యార్థులలో చెరగని ముద్ర ఉంటుందన్నా రు. ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్ మాట్లాడుతూ వార్షి కోత్సవం యెక్క ఆవశ్యకతను వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించా యి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చంద్ర, మంజుశ్రీ, మాధ వయ్య, సంధ్యారాణి, శ్రీనివాసులు, లీల, కామేశ్వరి, ఆదిలక్ష్మి, నాగ భూషణమ్మ, సుగుణ, సురేంద్ర, కుమార్, మస్తాన్, ఎస్ఎంసి చైర్మన్ షకీలా, రామచంద్రారెడ్డి విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాఠశాల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

**కోట, మేజర్‌న్యూస్:** పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యతని, ప్రతి ఒక్కరూ చెట్లను నాటడం ద్వారా కాలుష్యాన్ని తగ్గించి, వాతావరణ సమతుల్యతకు కృషి చేయాలని ఏఆర్‌డి భషీర్ అన్నారు. మంగళవారం ప్రపంచ ధరిత్రి దినోత్సవాన్ని పురస్కరించుకుని కోట ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో మొక్కలను నాటారు. ఏఆర్డీ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో ఉన్న ఎమ్మార్సీ మందిరంలో ధరిత్రి దినోత్సవ ప్రాముఖ్యత, పర్యావరణ పరిరక్షణ ఆవశ్యకతపై ప్రజలు, యువకులకు చైతన్యం కల్పించారు. పలువురు మాట్లాడుతూ భూమికి, పర్యావరణానికి ముప్పు వాటిల్లకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిదన్నారు. పర్యావరణ పరిరక్షణకు అందరూ కట్టుబడి ఉండాలన్నారు. జీవించడానికి మన పర్యావరణం చాలా ముఖ్యమైనదన్నారు. వాతావరణ అనుకూలంగా ఉండే విధంగా పర్యావరణం పట్ల శ్రద్ధ వహించడం ముఖ్యంమన్నారు. అంతేకాకుం డా గ్లోబల్ వార్మింగ్ ప్రభావాలను నివారించడానికి వివిధ నివారణ చర్యలను కూడా చేపట్టాలన్నారు. పర్యావరణ పరిరక్షణపై ప్రజలకు అవగాహన పెంచుకోవాలన్నారు. అప్పుడప్పుడు మొక్కలు నాటి పర్యవరణ రణలో భాగస్వాములు కావాలని కోరారు. గ్లోబల్ వార్మింగ్ తగ్గించుకోవడం కోసం పర్యావరణాన్ని కాపాడుకోవడం మన కర్తవ్యం, మనుగడకు, భవిష్యత్తు తరాలకు ప్రాథమిక అవసరం అని గుర్తు చేశారు. గిరిజనులకు ఉపాధి, సంక్షేమం, పర్యా వరణ పరిరక్షణే ప్రధాన ధ్యేయంగా ఏఆర్డీ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి బషీర్ తెలియజేసారు. అనంతరం అతిధులకు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నల్లపరెడ్డి జగన్మోహన్ రెడ్డి, ఏపీఓ పూర్ణిమ, పలగాటి భాస్కర్ రెడ్డి, షేక్ జలీల్ అహ్మద్, తీగల సురేష్, నెల్లూరు మోహన్ రెడ్డి, దారా సురేష్, పోలమ్మ, సుహాసిని, పర్యావరణ పరిరక్షణ యువజన సంఘం నాయకులు, సభ్యులు, గిరిజనులు ఏఆర్డీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## సాగరమాల రోడ్డుకు సర్వీస్ రోడ్లు,
# అండర్ పాస్‌లు ఏర్పాటుకు ఎంపీ మద్దెల గురుమూర్తి కృషి

### -జలదంకి వెంకట కృష్ణారెడ్డి

**నాయుడుపేట, మేజర్ న్యూస్:** ప్రజా సేవకుడుగా తిరుపతి పార్లమెంట్ సభ్యులు మద్దిల గురుమూర్తి సాగరమాల జాతీయ రహదారికి ఇరువైపులా సర్వీస్ రోడ్లు, అండర్ పాస్ లు ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్నారని నాయుడుపేట మున్సిపల్ వైస్ చైర్మన్ జలదంకి వెంకటకృష్ణారెడ్డి అన్నారు. సాగరమాల ఇరువైపులా తమ గ్రామాల



వద్ద సర్వీస్ రోడ్లు అండర్పాసులు ఏర్పాటు చేయాలని కోరుతూ మంగళవారం నెల్లూరులోని ఎన్ హెచ్ పి డి ఎంకే చౌదరిని నాయుడుపేట మున్సిపల్ వైస్ చైర్మన్ జలదంకి వెంకటకృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో రైతులు కలిశారు. ఈ సందర్భంగా ఆయన స్వర్ణకెరటాలు ప్రతినిధితో మాట్లాడారు.నాయుడుపేట- తూర్పు కనుపూరు వరకు నూతనంగా నిర్మిస్తున్న సాగరమాల జాతీయ రహదారి వెంబడి వ్యవసాయ భూములు కలిగిన రైతులు నాయుడుపేట మున్సిపల్ వైస్ చైర్మన్ జలదంకి వెంకట కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో తమ గ్రామాల వద్ద సాగరమాల రహదారికి అండర్ పాస్ లు,సర్వీస్ రోడ్లు ఏర్పాటు చేయాలని ఆందోళన చేస్తున్న విషయం తెలిసిందే.ఈప్రాంత రైతుల బాధలను వెంకటకృష్ణారెడ్డి, తిరుపతి ఎంపీ గురుమూర్తి దృష్టికి తీసుకుని వెళ్లారు. గురువారం తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖా నితిన్ గడ్కరీ తో బేటీ అయ్యారని అన్నారు. ఈసందర్బంగా నాయుడుపేట, తూర్పు కనుపూరు జాతీయ రహదారి -71లో ప్యాకేజ్ 4, వరగలి క్రాస్, తూర్పు కనుపూరు జాతీయ రహదారి-516 డబ్ల్యూ ప్యాకేజ్ 2లో సర్వీస్ రోడ్లు, వెహికల్ అండర్ పాస్ లు మంజూరు చేసి సరైన మౌలిక సదుపాయాలు కల్పించాలని ఎంపీ కోరారన్నారు.

## రీ సర్వే పైలెట్ ప్రాజెక్టుపై అవగాహన ర్యాలీ

**కుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని చెక్కునత్తం పంచాయతీ కనమపచ్చార్లపల్లి రెవెన్యూ గ్రామములో రీ సర్వే పైలెట్ ప్రాజెక్టు పై అవగాహన ర్యాలీ కార్యక్రమాన్ని స్థానిక రెవెన్యూ సిబ్బంది నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న రెవెన్యూ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం రీ సర్వే ప్రాజెక్టు తీసుకువచ్చినట్టు తెలిపారు. సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు త్వరలో రీ సర్వే పైలెట్ ప్రాజెక్టును చెక్కునత్తం పంచాయతీలో నిర్వహిస్తున్నామని, అందరూ సహకరించాన్నారు. కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.






## రైతులు మేలైన వంగడాలను ఎంచుకోవాలి

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** రైతులు మేలైన వంగడాలను ఎంచుకోవాలని జిల్లా డీఆర్సీ వ్యవసాయ అధికారిని లక్ష్మీ కోరారు. మంగళవారం మండలంలోని ఆళ్ళమడుగు రైతు సేవా కేంద్ర పరిధిలోని బుచ్చిరెడ్డి కండ్రిగ గ్రామంలో రైతులను ఉద్దేశించి మాట్లాడారు. రైతులందరూ ఖరీఫ్ సీజన్ కు ముందస్తుగా పొలాలను దుక్కులు దున్ని సిద్ధం చేసుకోవాలన్నారు. మేలైన విత్తన రకాలను ఎంపిక చేసుకుని విత్తన శుద్ధి చేసుకోవాలన్నారు. వేసవిలో మినుము, పెసర వంటి పప్పు దినుసుల సాగు, ఈ పంట నమోదు కార్యక్రమాలను చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో వెదురు కుప్పం వ్యవసాయ అధికారిని వనిత, రైతులు పాల్గొన్నారు.

## గోవిందా సాయి గెస్ట్ హౌస్‌లో విద్యుత్ అంతరాయం
## ప్రాణాలతో బయటపడిన లిఫ్ట్‌లో చిక్కుకున్న భక్తులు

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమలలోని గోవిందా సాయి గెస్ట్ హౌస్ లో మంగళవారం ఉదయం విద్యుత్ అంతరాయం కారణంగా భక్తులు ఒక్కసారిగా ఆందోళనకు లోనయ్యారు. కడప జిల్లా



నుంచి వచ్చిన హేమసుందర్ రెడ్డి అనే భక్తుడు కుటుంభం లిఫ్ట్‌లో ప్రయాణిస్తున్న సమయంలో విద్యుత్ సరఫరా ఆగిపోవడంతో లిఫ్ట్ ఆగిపోయింది. సిబ్బంది వెంటనే స్పందించి లిఫ్ట్ డోర్ లను ఓపెన్ చేసి బయటకు తీసుకొచ్చారు.సుమారు 20 నిమిషాల పాటు లిఫ్ట్‌లోనే చిక్కుకున్న హేమసుందర్ రెడ్డి కుటుంబ సభ్యులు అనంతరం స్వల్ప అస్వస్థతకు గురైన చిన్నారులు. ఈ ఘటనకు సంబంధించి టిటిడి రీషాప్షన్ అధికారులు విచారణ చేపట్టారు.

## ఇకపై శుక్రవారం ప్రజాదర్బార్ నిర్వహణ : ఎమ్మెల్యే గురజాల

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** చిత్తూరు నగరంలోని స్థానిక లక్ష్మీ నగర్ కాలనీ లోని చిత్తూరు ఎమ్మెల్యే కార్యాలయంలో నిర్వహించే ప్రజాదర్బార్ ఇకపై శుక్రవారం రోజున"ప్రజా ఫిర్యాదుల స్వీకరణ" కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ ఒక ప్రకటనలో తెలిపారు. పార్టీ ఆదేశాల మేరకు బుధవారం నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమాన్ని ఇకపై శుక్రవారం రోజున నిర్వహించనున్నట్లు తెలిపారు. నియోజకవర్గ ప్రజలు మార్పును గమనించాలని కోరారు.



## జిల్లా వ్యాప్తంగా డ్రోన్ కెమెరాలతో నిరంతరం నిఘా పెడతతాం

**తిరుపతి బ్యూరో,మేజర్ న్యూస్:** జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు ఐపీఎస్ ఆదేశాలతో తిరుపతి లోని ట్రాఫిక్ రద్దీ గా ఉండే రైల్వేస్టేషన్ ప్రాంతం లో డ్రోన్ కెమెరాలతో ప్రత్యేక దృష్టి పెట్టిన ట్రాఫిక్ పోలీసు సిబ్బంది. తిరుపతి రైల్వే స్టేషన్, విష్ణు నివాసం వంటి ట్రాఫిక్ రద్దీ గా ఉండే ప్రాంతాలలో డ్రోన్ కెమెరాతో పరిశీలించారు.అంతే కాకుండా డ్రోన్ కెమెరా తో రోడ్డు మీద ఇష్టం వచ్చినట్లు డ్రైవింగ్ చేస్తున్న వారిని గుర్తించారు.నిషేధిత హారన్స్ తో శబ్దం చేసుకుంటూ వెళుతున్న జీపు డ్రైవర్లను గుర్తించి వారికి ఫైన్స్ వేయటంతో పాటు హారన్స్ తొలగించారు.ఇంకొకసారి నిషేధ హారన్స్ జీబ్ డ్రైవర్స్ వాహనాలు రోడ్డు మీద నడిపితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామంటూ ట్రాఫిక్ పోలీసులు హెచ్చరించారు. తిరుపతి జిల్లా వ్యాప్తంగా డ్రోన్ కెమెరాస్ తో నిరంతరం నిఘా పెడతామని పోలీస్ సిబ్బంది అన్నారు ట్రాఫిక్ పోలీసులు లేరు అని రయ్ రయ్ అంటూ వెళుతున్న నిషేదిత హారంతో శబ్దం చేసుకుంటూ వెళ్లిన అలాంటి వారిపై డ్రోన్లతో తిరుపతి జిల్లా పోలీసులు నిఘా ఉంచుతామన్నారు.తిరుపతి ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది డ్రోన్లతో ట్రాఫిక్ క్రమబద్ధీకరణ చేయడంతో ఇతర ప్రాంతాల



నుంచి తిరుపతికి వచ్చిన భక్తులు సంతోషం వ్యక్తం చేశారు. తిరుపతి పోలీసులు డ్రోన్లతో నిఘా పెట్టడం వల్ల భక్తులను కూడా ఎవరూ మోసం చేసేందుకు సాహసించరని తిరుపతి పోలీసులను ఇతర ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు కొనియాడారు.ఈ కార్యక్రమం లో సంజీవ్ కుమార్ సి ఐ ట్రాఫిక్ ఆర్ వినోద్ కుమార్ సీఐ సైబర్ క్రైమ్స్ ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ ఫలితాలలో "మెరిసిన పలమనేరు ఆణిముత్యం

**పలమనేరు మేజర్ న్యూస్:** మంగళవారం వెలువడిన 2024 సంవ యు.పి.ఎస్.సి సివిల్ సర్వీసెస్ పరీక్షా ఫలితాలలో ఆల్ ఇండియా ర్యాంకు '904" చిత్తూరు జిల్లా పలమనేరు వాసి శ్రీ రంపం శ్రీకాంత్ సాధించడం పట్ల పలువురు బంధు మిత్రులు శుభాకాంక్షలు తెలుపడమైనది. రంపం శ్రీకాంత్ పాఠశాల విద్యాభ్యాసము పలమనేరు లో, ఇంజినీరింగ్ గ్రాడ్యుయేషన్ సిబిఐటీ హైదరాబాదులో, ఎంబీఏ-ఐఐ ఎం బెంగుళూరులో చేశారు. తర్వాత ప్రముఖ సంస్థలైన గూగుల్, అమెజాన్లో డిజిటల్ మార్కెటింగ్ మేనేజర్గా పనిచేస్తు, క్రమశిక్షణ పట్టుదలతో శిక్షణ లేకుండానే - స్వంత ప్రణాళికలతో నిర్విరామంగా కృషి చేసి 2024 యుపిఎస్సి సివిల్ సర్వీసెస్ లో ఉన్నతమైన ర్యాంకు సాధించినందుకు గాను తల్లి తండ్రులు రేణుక, నాగరాజు( రిటైర్డ్ టీచర్) అత్తమామలు జ్యోత్స్న, చంద్రబాబు మరియు తన విజయానికి వెన్నంటి నిలిచిన శ్రావ్య కి ప్రత్యేక కృతజ్ఞతాభి వందనములు శ్రీకాంత్ తెలిపారు.



## డీఎస్సీ నోటిఫికేషన్‌తో ఇచ్చి మాట నిలుపుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు

**- నిరుద్యోగుల జీవితాలకు పునాదులు వేసిన సీఎం**

**- ఏపీ రాష్ట్ర నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం**

**తిరుపతి ప్రెస్ క్లబ్, మేజర్ న్యూస్ :** ఆంధ్ర రాష్ట్రంలో నిరుద్యోగుల జీవితాల్లో వెలుగులు నింపేలా డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చి, మాట నిలబెట్టుకున్న నేతగా సీఎం చంద్రబాబు నాయుడు నిలిచారని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర నాయి బ్రాహ్మణ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం చెప్పారు. తిరుపతి ప్రెస్ క్లబ్ లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో టీడీపీ ప్రభుత్వ హయాంలో 1,80, 272 ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయడం జరిగిందన్నారు. ఆనాడు అది చరిత్రకాగా నేడు ఆ చరిత్రను పునరావృతం చేయడానికి సిద్ధమయ్యారన్నారు. గత వైసీపీ ప్రభుత్వం ఒక్క టీచర్ పోస్ట్ కూడా భర్తీ చేయకుండా ఉత్తుత్తి డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చి నిరుద్యోగులను మభ్యపెట్టడానికి ప్రయత్నించిందన్నారు. అయితే యువగళం పాదయాత్రలో




నిరుద్యోగుల బాదలు విన్న టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి, ప్రస్తుత విద్య ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ఆనాడే మెగా డీఎస్సీ ఇస్తామని ప్రకటించడం జరిగిందన్నారు. టిడిపి మేనిఫెస్టోలో సైతం మెగా డీఎస్సీ అంశాన్ని చేర్చి ఇప్పుడు ఆ మాట నిలబెట్టుకున్న ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. తాజాగా 16,347 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ ఇవ్వడం పట్ల రాష్ట్రంలోని నిరుద్యోగులు సంబరాలు చేసుకుంటున్నారని అన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా 26 జిల్లా లో బిసి స్టడీసర్కిల్స్ ద్వారా 5200 మందికి ఉచిత డిఎస్సీ శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. రాష్ట్ర విద్యా శాఖ మంత్రిగా నారా లోకేష్ బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి విద్యారంగంలో అనేక మార్పులకు శ్రీకారం చుట్టారని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడానికి ఇది దోహదపడుతుందన్నారు. గత ఆరు సంవత్సరాలుగా ఉపాధ్యాయ పోస్టుల కోసం ఎదురుచూస్తున్న వేలాదిమంది రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన డీఎస్సీతో ఆనందంగా ఉన్నారని చెప్పారు. సూపర్ సిక్స్ హామీలలో చెప్పినవి, చెప్పనివి కూడా అమలు చేస్తూ చంద్రబాబు నాయుడు అందరికీ ఆదర్శంగా నిరుస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో రజక కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ కరాటే చంద్ర,శాలివాహన విభాగం పార్లమెంట్ కన్వీనర్ ఆముదాల తులసి దాస్, రజక సంఘం రాష్ట్ర నాయకులు అక్కినపల్లి లక్ష్మయ్య తదతరులు పాల్గొన్నారు.

# శ్రీవారి సేవలో సినీ ప్రముఖులు

**తిరుమల, మేజర్ న్యూస్:** కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వరుని ప్రముఖ సినీ నటుడు విజయ కుమార్ దర్శించుకున్నారు. మంగళవారం ఉదయం విఐపీ విరామ సమయంలో కూతురు, నటి శ్రీ దేవి, ఇతర కుటుంబ సభ్యులతో స్వామివారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేద ఆశీర్వచనం అందించగా ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి పట్టువస్త్రాలు సత్కరించారు.ఆలయం వెలుపల విజయ కుమార్ మీడియాతో మాట్లాడుతూ దేవుని పిలుపు లేనిదే తిరుమలకు రాలేమని అన్నారు. కుటుంబ సమేతంగా తిరుమలకు వచ్చి శ్రీ స్వామి వారిని దర్శించుకోవడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నట్లు తెలిపారు. చాలా మంచి దర్శన భాగ్యం కలిగిందని చెప్పారు. దేశ ప్రజలు సుభిక్షంగా ఉండాలని కోరుకున్నట్లు తెలియజేశారు. అనంతరం శ్రీదేవి మీడియాతో మాట్లాడుతూ చాలా రోజుల అనంతరం స్వామి వారిని దర్శించుకోవడం సంతోషంగా ఉందన్నారు. త్వరలోనే అనేక సినిమాలు రానున్నాయని తెలియజేశారు. సుందరకాండ సినిమా విడుదల కానుందని సినిమా ఘనవిజయం సాధించాలని ఆకాంక్షించారు.



# మంత్రి కొండపల్లి శ్రీనివాస్ జిల్లాకు రాక

**- కలెక్టర్ వెంకటేశ్వర్లు**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ఎం ఎస్ ఎం ఈ, సెర్ఫ్ , ఎన్ఆర్ఐ ఎంపవర్మెంట్ రిలేషన్స్ శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఈనెల 23, 24వ తేదీలలో జిల్లాలో పర్యటించనున్నారనీ జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్లు ఒక ప్రకటన లో తెలిపారు. ఈనెల 23 న ఉదయం 9 గంటలకు శ్రీ సిటీని సందర్శించి అనంతరం 10 నుండి 11 30 గంటల వరకు శ్రీ సిటీ ఎండి శ్రీ సిటీ ఎంఎస్ఎం ఈ/ ఇండస్ట్రీస్ అసోసియేషన్, అంబత్తూర్ ఇండస్ట్రియల్ ఎస్టేట్ అసోసియేషన్ వారితో సమావేశం అవుతారని తెలిపారు. అనంతరం మధ్యాహ్నం రెండు గంటల నుండి సాయంకాలం 6 గంటల వరకు రౌతు సూరమాల వద్ద సైట్ ను సందర్శిస్తారని మరియు శ్రీకాళహస్తి వద్ద గల క్రాఫ్ట్ క్లస్టర్ ప్రాజెక్ట్ ను సందర్శించి అనంతరం రేణిగుంట వద్ద గల సభ్యులతో ఇంటరాక్షన్ అవతారని తెలిపారు. అనంతరం తిరుపతిలో బస చేసి 24 న ఉదయం తిరుమల శ్రీవారిని దర్శించుకుంటారని, అనంతరం ఉదయం 10 గంటలకు జిల్లాలోని ప్రోగ్రెస్ పై ఉమ్మడి చిత్తూరు తిరుపతి జిల్లా కలెక్టర్లతో కలిసి సంబంధిత లైన్ డిపార్ట్మెంట్ అధికారులతో నిర్వహించే సమావేశం నందు పాల్గొంటారని తెలిపారు. అనంతరం మధ్యాహ్నం 2 గంటలకు రివ్యూ పై ఉమ్మడి చిత్తూరు, తిరుపతి, అన్నమయ్య జిల్లాల కలెక్టర్లతో సమావేశం నిర్వహించనున్నారని, అనంతరం రాత్రికి కడపకు బయలుదేరి వెళ్ళనున్నారనీ ఆ ప్రకటన లో జిల్లా కలెక్టర్ తెలిపారు.

# ఆరోపణలపై కాణిపాకంలో ప్రమాణానికి సిద్ధమా?



**రామచంద్రపురం, మేజర్ న్యూస్:** చంద్రగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే పులివర్తి నాని పై అసత్య ఆరోపణలు చేయడం ఎంతవరకు సమంజసం అని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు తిరుమలరెడ్డి అన్నారు. మంగళవారం మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ నాయకులతో కలిసి ఆయన ప్రెస్ మీట్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో రాఘవ కన్స్ట్రక్షన్ పేరుతో డూప్లికేట్ బిల్లులతో గ్రావెల్ దోచుకుంది మీరు కాదా అని పేర్కొన్నారు. నెనూరు వద్ద మట్టి మాఫియా పాల్పడినప్పుడు ఆ చెరువు తూములు కూడా ధ్వంసం చేసి మట్టిని తలలించి అమ్ముకునింది మీరే కాదా అని గుర్తు చేశారు. నీతి నిజాయితీకి మారుపేరైన ఎమ్మెల్యే పులివర్తి నాని పై అభండాలు వేయడం ఎంతవరకు సమంజసమన్నారు. ఇలాంటివి మరలా పునరావతమైతే తగిన బుద్ధి చెప్పక తప్పదని హెచ్చరించారు. నియోజకవర్గ తెలుగు యువత ఉపాధ్యక్షులు కొట్టే ధనంజయ రెడ్డి మాట్లాడుతూ మండలంలోని సి. రామాపురం గ్రాముల ఎక్కదాకుల సర్వేనెంబర్ 95 లో సుమారు 18 ఎకరాలు రైతుల భూమిని లాక్కుంది మీరు కాదా అని ఎద్దేవా చేశారు. భూమి ఇసుక మట్టి మాఫియా కు మారుపేరుగా నిలిచింది మీ కుటుంబమే అందుకు తగిన ఆధారాలు మా దగ్గర ఉన్నాయని చెప్పారు. కాణిపాకం లో ప్రమాణానికి మేము సిద్ధంగా ఉన్నామని మీరు సిద్ధమేనని సవాలు విసిరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు నరసింహారెడ్డి, కోరా హరిప్రసాద్ , ముని రామిరెడ్డి, కొట్టే గిరిధర్ రెడ్డి, తాటి రెడ్డి వెంకటేష్ రెడ్డి, ముద్దుకృష్ణారెడ్డి, బండారు ధనంజయలు, మోహన్ రెడ్డి, బాల ప్రసాద్ పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో మాజీ వైఎస్ ఎంపిపి మృతి



ఐరాల, (మేజర్ న్యూస్) ఐరాల మండలం పరిధిలోని పొలకల లో మంగళవారం దివ్యచక్రవాహనాన్ని ట్రాక్టర్ ఢీకొన్న సంఘటనలో ఐరాల మండల తెలుగు దేశం పార్టి నాయకుడు,ఐరాల మండల మాజీ వై ఎస్. ఎంపిపి ధనజయ నాయుడు అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానికులు సమాచారం మేరకు వివరాలు ఇలా లావున్నాయి. ఐరాల మండలం నాంపల్లి గ్రామానికి చెందిన ధనంజయ నాయుడు దివ్య చక్రవాహనం లో పొలకలలో వెళ్తుండగా అదే సమయంలో అతి వేగంగా వస్తున్న ట్రాక్టర్ ఢీకొన డంచేత ధనంజయ నాయుడు తలపై టైరు ఎక్కడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానికులు సమాచారం మేరకు పోలీసులు శవాన్ని పోస్టు మార్టం నిమ్మితం చిత్తూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఘనంగా పురందేశ్వరి జన్మదిన వేడుకలు



**పుంగనూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు రాజమండ్రి ఎంపీ దగ్గుపాటి పురందేశ్వరి జన్మదిన వేడుకలు పట్టణ అధ్యక్షులు జగదీష్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయమే సుగుటూరు గంగమ్మ తల్లి గుడిలో దగ్గుపాటి పురందేశ్వరి పేరు మీద ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించామన్నారు ఆమె ఆయురారోగ్యాలుతో నిండు నూరేళ్లు వర్ధిల్లాలని అమ్మవారిని కోరుకున్నామన్నారు. పుర వీధుల్లో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారుఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షురాలు మల్లికా రాణి సీనియర్ నాయకులు మణి మొదలియార్ డాక్టర్ జగన్నాథం వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తొట్టంబేడు గుంట కబ్జా భూములపై విచారణ



**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:** మండలంలో గత వైయస్సార్ పార్టీ పరిపాలనలో జరిగిన భూ కుంభకోణాలపై ప్రత్యేక టీం ద్వారా విచారణ చేస్తున్నామని శ్రీకాళహస్తి ఆర్డిఓ భాను ప్రకాష్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం సూర్య దినపత్రికలో వచ్చిన వార్తకు స్పందించిన ఆయన తొట్టంబేడు రెవెన్యూలో ప్రతి సర్వే నెంబర్ ని క్షుణ్ణంగా పరిశీలిస్తు న్నామని కబ్జాలపై కఠిన చర్ల తీసుకుంటామని తెలిపారు. కాలువలు. గుంటలు కబ్జాదారులపై ల్యాండ్ గ్లాబ్లింగ్ కేసులు నమోదు చేసి భూములు స్వాధీనం చేసుకుంటామని తెలిపారు.

# తొండవాడ గ్రామపంచాయతీలో "మహిళలతో పులివర్తి సుధా ముఖాముఖి"

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** మండలంలోని తొండవాడ గ్రామపంచాయతీలో మంగళవారం ఉదయం మహిళలతో ముఖాముఖి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా టిడిపి మహిళా నేత పులివర్తి సుధా రెడ్డి హాజరయ్యారు. తొండవాడ గ్రామానికి విచ్చేసిన సుధా రెడ్డికి పంచాయతీలోని కూటమి నాయకులు, మహిళా సంఘాల సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు శాలువాలు కప్పి, ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన మహిళలను ప్రతి ఒక్కరిని పేరుపేరునా ఆప్యాయంగా పలకరించారు. గ్రామంలోని మహాగణపతి స్వామికి, గ్రామ దేవత సత్యమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సుధారెడ్డి మాట్లాడుతూ "కూటమి ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదు.. చేతల ప్రభుత్వం, అధికారం చేపట్టిన తొమ్మిది నెలల్లోనే అభివృద్ధి పథంలో నియోజకవర్గం



ముందుకు సాగుతోందని, పార్టీలకు సంబంధం లేకుండా అభివృద్ధి చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తున్నారని ఆమె అన్నారు. గత ప్రభుత్వంలో చంద్రగిరి నియోజకవర్గంలో 60 వేలకు పైచిలుకు ఉన్న దొంగ ఓట్లను తొలగించేందుకు కార్యకర్తలు ఒక యుద్ధమే చేశామని తెలిపారు. ఎన్నికల సమయంలో పార్టీ కార్యకర్తలు ఎంతో కష్టపడి పనిచేశారు. వారి సేవలను అభినందిస్తూ కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలు తెలివైన మంచి నిర్ణయం తీసుకున్నారు. ఉచితాలకు లొంగకుండా అభివృద్ధిని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గిరిధర్ రెడ్డి, కుమార్ రాజా రెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షులు ఉమాపతి రెడ్డి, పులికంటి మోహన్ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ కాలం జగన్మోహన్ నాయుడు, బిసి మండల పార్టీ అధ్యక్షుడు మనీ యాదవ్, జనసేన మండల పార్టీ అధ్యక్షుడు తపసి మురళి రెడ్డి, విజయ భాస్కర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి మనోజ్ రెడ్డి ఎం గోపాల్ రెడ్డి సుబ్రహ్మణ్యం యాదవ్, రఘు యాదవ్, లోకయ్య ఆచారి, కోటీశ్వర్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, సుదర్శన్ అయ్యప్ప, బాల కిషోర్, శేఖర్, వావిలూరు రాఘవ, మహిళా కార్యకర్తలు తపసి వరలక్ష్మి, ఎం అమరావతి, పులికంటి తేజవతి, సుకన్య, ఉష, కే భువనేశ్వరి, కే రాజేశ్వరి కూటమి పార్టీ నాయకులు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# మోహన్ బాబు విశ్వవిద్యాలయంలో భూమి దినోత్సవం

**చంద్రగిరి, మేజర్ న్యూస్:** మోహన్ బాబు విశ్వవిద్యాలయంలో భూమి దినోత్సవంను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఐఎఫ్ఎస్ అధికారులు పి. వివేక్, ఎం. నరేందెరన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా పి .వివేక్ మాట్లాడుతూ భూమిపై ప్లాస్టిక్ ప్రభావం, మానవ జీవితంపైకలిగించే నష్టాలు గురించి వివరంగా తెలియజేశారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం భూమి సంరక్షణ కోసంసాంప్రదాయ పద్ధతులను పాటించడం ద్వారా భూమి మెరుగుపరచవచ్చని హితవు పలికారు. అనంతరం నరేందెరన్ మాట్లాడుతూవిద్యుత్ వినియోగాన్ని తగ్గించి, సమర్థవంతముగా వినియోగించాలి,అనే విషయంపైదృష్టి కేంద్రీకరించాలన్నారు. ప్రస్తుత కాలంలోజీవ ఇంధన వనరులను ప్రకృతి సిద్ధంగా మార్చి ఉపయోగిస్తే మార్గాలపైస్పష్టత నిచ్చారు. ఈ సందర్భంగా "సస్టైనబుల్ కుకింగ్ ఛాలెంజ్ ,నేచురల్ డైస్ తోపెయింటింగ్, జీరో వేస్ట్ ఇన్నోవేషన్ కాంటెస్ట్, క్రాఫ్టింగ్ నేచురల్ పెర్ఫ్యూమ్స్," వంటి అనేక అంశాలతో కార్యక్రమాలు నిర్వహించబడాయి. విద్యార్థులుఈ కార్యక్రమంలో పాల్గొని బహుమతులను ముఖ్య అతిథులు, వ్యవసాయ కళాశాల డీన్ డాక్టర్ టి. గిరిధర్ కృష్ణ తోకలిసి అందించారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ కే. కరుణాకరన్, రిజిస్ట్రార్ డాక్టర్ కే. సారధి పాల్గొన్నారు.

# ఇరు వర్గాలపై కేసు నమోదు

**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** పెద్దపంజాణి మండలం గ్రామ పంచాయతీ పంచాయతీ, చదల్లవారి పల్లి గ్రామములో ఇరు వర్గాల పై కేసు నమోదు చేసినట్లు పెద్దపంజాణి ఎస్సై ధనుంజయ రెడ్డి తెలిపారు. ఆస్తి పంపకాల విషయంగా అన్నదమ్ములు అయిన యుగందర్, మునికుమార్ లలో రెడ్డెప్ప, వల్లమ్మ, యుగందర్ లు ఒక వర్గముగా మునికుమార్, వెంకటలక్ష్మి అనే మల్లిక రెండవ వర్గముగా ఏర్పడి గొడవ పడగా స్థానిక పెద్దపంజాణి పోలీస్ కానిస్టేబుల్ ఆరిఫ్ వెళ్ళి సర్ది చెప్పినా వినినందున వారి ఆరిఫ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పెద్దపంజాణి పోలీసు స్టేషన్ లో క్రైమ్ నెంబర్. 52/2025 గా హెడ్ కానిస్టేబుల్ రసీద్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఆయన తెలిపారు.

# క్షేత్ర సహాయకుడి పై దాడి కేసు నమోదు



**పెళ్లకూరు, మేజర్ న్యూస్:** పునబాక గ్రామపంచాయతీ క్షేత్ర సహాయకుడి పై మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఏపీవో దాడి చేసిన ఘటన మండలంలోని ఉపాధి హామీ కార్యాలయంలో చోటుచేసుకుంది. వివరాల్లో కెళితే మండలంలోని పున బాక గ్రామపంచాయతీకి చెందిన క్షేత్ర సహాయకులు రోజు వారి లాగానే మంగళవారం కార్యాలయానికి విధులకు హాజరయ్యారు. ఉపాధి హామీ కూలీలకు మస్టర్ల పై సంతకం చేయాలని ఏపీవో దయానందం ని క్షేత్ర సహాయకులు కోరారు. ఆయన సంతకాలు పెట్టను అని నిరాకరించడంతో వారిద్దరి మధ్య కొద్దిసేపు వాగ్వాదం చోటు చేసుకుంది. ఈ క్రమంలో ఏపీవో దయానంద్ క్షేత్ర సహాయకుడు పై క్యారేజీ బాక్స్ తో దాడి చేసి తలను గాయపరిచాడు. దీంతో తలకు తీవ్ర రక్త గాయం కావడంతో స్థానికుల ఉపాధి హామీ సిబ్బంది సహాయంతో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. ఈ మేరకు స్థానిక ఎస్ఐ కే.నాగరాజు క్షేత్ర సహాయకులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఏపీవో దయానంద్ పై కేసు నమోదు చేశారు. ఏపీవోగా విధులు నిర్వహిస్తున్న దయానంద్ మరి కొద్ది రోజుల్లో రిటైర్మెంట్ ఉన్న కారణంగా క్షేత్ర సహాయకులపై విచ్చలవిడిగా ప్రవర్తిస్తున్నాడు. ఏరా రారా పోరా అంటూ క్షేత్ర సహాయకులని విలువ లేని మాటలు అంటున్నాడు. మరి కొద్ది రోజుల్లో రిటైర్మెంట్ అవుతున్న సందర్భంగా ఏపీఓ ఇలా చేయడం మండలంలోని అన్ని పంచాయతీలు చెందిన క్షేత్ర సహాయకులు సరి కాదంటున్నారు. ఇప్పటికైనా జిల్లా స్థాయి అధికారులు వెంటనే స్పందించి ఏపీవో దయానంద్ పై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# పరుల సేవే పరమార్ధం: - డాక్టర్ యల్లంపాటి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గంలో పరులు సేవే తన పరమార్థమని ప్రముఖ సంఘ సేవకులు, శ్రీకాళహస్తి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ యల్లంపాటి కోటేశ్వరబాబు తెలిపారు. శ్రీకాళహస్తి మండలం నారాయణపురం, జింగిలిపాలెం, మద్దిలేడు, జంగాలపల్లి, ఎర్రగుడిపాడు. ఏర్పేడు మండలం కాట్రకాయలగుంట, పాగాలి ప్రాథమిక పాఠశాలల్లో మంగళవారం 216 మంది విద్యార్థులకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పరులకు సేవ చేయడంలో తనకు ఎంతో సంతృప్తి ఉంటుందన్నారు. అందుకోసమే తాను ఈ సేవా కార్యక్రమాలు చేస్తున్నానని కోటేశ్వరబాబు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**భక్తులకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ :** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం దర్శనం కొరకు వచ్చిన భక్తులకు శ్రీకాళహస్తి ప్రముఖ సంఘ సేవకులు బాబు భక్తులకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. వేసవి కాలంలో భక్తులు ఇబ్బందులు పడుతుండటంతో శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి సూచనలతో సంఘ సేవకులు వై. కోటేశ్వరబాబు మంగళవారం శ్రీకాళహస్తీశ్వరాలయం 3, 4వ గేట్ల వద్ద భక్తులకు ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. దీంతో వారు ఉపశమనం పొందారు. దీంతో వారు ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి, కృతజ్ఞతలు తెలిపారు. సుమారు 364 ఓఆర్ఎస్ ప్యాకెట్లను ఆయన పంపిణీ చేశారు. కోటేశ్వరబాబు దశాబ్దాల కాలంగా పలు సేవా కార్యక్రమాలు చేశారు. ఈ సందర్భంగా కోటేశ్వర బాబు మాట్లాడుతూ స్థానిక శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ముక్కంటి ఆలయంలో భక్తుల సౌకర్యం ఎన్నో కార్యక్రమాలు చేపట్టి భక్తుల నుండి ప్రశంసలు అందుకున్నారని అందులో భాగంగా ఆయన సూచనల మేరకు నేడు వేసవి ఉపశమనం నుండి భక్తులకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేశామన్నారు.





# భూమిని కాపాడుకోవడం మన తక్షణ కర్తవ్యం

## -విద్యార్థినిలకు ప్రిన్సిపాల్ నారాయణమ్మ సూచన

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** భూమిని పరిరక్షించుకోవడం మనందరి తక్షణ కర్తవ్యం అని స్థానిక శ్రీ పద్మావతి మహిళా డిగ్రీ, పీజీ కళాశాల ప్రిన్సిపాల్ నారాయణమ్మ విద్యార్థినిలకు సూచించారు. మంగళవారం ప్రపంచ ధరిత్రి దినోత్సవంను పురస్కరించుకుని కళాశాల నందు ఎన్ఎస్ఎస్ విభాగం, పర్యావరణ శాస్త్ర విభాగం,జాగ్రఫీ విభాగాల ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రిన్సిపాల్ నారాయణమ్మ మాట్లాడుతూ. భూ సంరక్షనే మన ధ్యేయంగా బ్రతకాలి అన్నారు. భూమిని తవ్వి ఖనిజాలను వెలికితీయటం వల్ల ధరిత్రికి హాని కలుగుతోందన్నారు. భూ సంరక్షణ గురించి సమాజానికి అవగాహన కలిగించాలని విద్యార్థినిలకు తెలియజేశారు. అనంతరం ఎన్ఎస్ఎస్ అధికారిని డాక్టర్ కృష్ణవేణి మాట్లాడుతూ..వాతావరణ కాలుష్యాన్ని నివారించడం వలన భూమిని సంరక్షించుకోవచ్చు అన్నారు. అలాగే నీటి నిలువలను కాపాడుకోవాలని విద్యార్థినులకు పిలుపునిచ్చారు. ఈ



సందర్భంగా జరిగిన ర్యాలీలో విద్యార్థినిలు"ఒక భూమి ఒక జీవితం",భూమిని కాపాడుకుందాం-జీవితాలను రక్షిద్దాం, పచ్చని చెట్లు-ప్రగతికి మెట్లు లాంటి నినాదాలను చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ వరప్రసూన, డాక్టర్ శ్యామల,డాక్టర్ చంద్రశేఖర్ రెడ్డి, డాక్టర్ కస్తూరి,డాక్టర్ శోభ,డాక్టర్ టికె.పద్మజ,పెద్ద ఎత్తున విద్యార్థినిలు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయురాలుకు సన్మానం

**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** మండలంలోని అప్పినపల్లె జిల్లా పరిషత్ పాఠశాలలో శనివారం డిప్యుటేషన్ పై సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయురాలుగా పని చేస్తున్న ఉపాధ్యాయురాలు భాను బదిలీ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయ బృందం మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ పందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నంద కుమార్ మాట్లాడుతూ అతి తక్కువ సమయంలో డిప్యుటేషన్ పై సాంఘీక శాస్త్ర ఉపాధ్యాయురాలు ఉత్తమ బోధనలతో విద్యార్థులను, ఉన్నత స్థాయికి తీసుకొచ్చారని ఉపాధ్యాయురాలు భాను సేవలను కొనియాడారు. జీవశాస్త్ర ఉపాధ్యాయుడు వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయురాలు భాను ఏపాఠశాలతో పనిచేసినా ఆపాఠశాలకు గౌరవం లభిషందన్నారు. అనంతరం సన్మాన గ్రహీత భాను మాట్లాడుతూ, విద్యార్థులు కష్టపడి చదివి, ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. ఈ కారక్రమంలో ఉపాధ్యాయులు గోపి, ఉదయకుమార్ లక్ష్మీప్రసన్న, శంకర్, శ్రీదేవి, భారతి, ప్రసాద్, హరికృష్ణ, సోమ శేఖర్ పాల్గొన్నారు.



# వైకాపా రామకుప్పం మండల అధ్యక్షులుగా వెంకట్రామిరెడ్డి

## – నూతన కమిటీకి ఎమ్మెల్సీ భరత్ అభినందన



**శాంతిపురం, మేజర్‌న్యూస్:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రామకుప్పం మండలం నూతన కమిటీని మంగళవారం కుప్పం ఎమ్మెల్సీ క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ ఇన్చార్జ్ కే ఆర్ జే భరత్ ఆధ్వర్యంలో ప్రకటించారు. రామకుప్పం మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులుగా వెంకటరామిరెడ్డి అలియాస్ బాబు రెడ్డి ఉపాధ్యక్షులుగా పెన్వెల్ సింహ, రవి నాయక్, మండల కార్యదర్శులుగా రాజగోపాల్, నాగరాజు, మంజునాథ్, శ్రీధర్ రెడ్డి, కామరాజు నాయక్, శివ శంకర్ మండల పార్టీ మెంబర్స్ 15 మంది నియమించడం జరిగింది. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన మండల కమిటీ అధ్యక్ష కార్యదర్శులను, సభ్యులను ఎమ్మెల్సీ కె ఆర్ జ భరత్ అభినందించి పార్టీ పటిష్టతకు నిర్విరామంగా కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో మండల జడ్పిటిసి నితిన్ రాఘవరెడ్డి ,మాజీ ఎంపీపీ సుబ్రహ్మణ్యం ,కోకన్వీనర్ చంద్రారెడ్డి ,కో కన్వీనర్ బాబురెడ్డి ,మాజీ సింగల్ విండో చైర్మన్ సుగుణప్ప, రవి నాయక్, భాస్కర్ నాయక్ ,ఎంపీటీసీ వెంకటేష్ సర్పంచులు రాజా, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# చౌడంపల్లి పాఠశాలలో వీడ్కోలు సమావేశం

**శాంతిపురం, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని చౌడంపల్లి మండల ప్రజా పరిషద్ పాఠశాల నందు 5వతరగతి చదువుతున్న విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు సమావేశం జరిపారు విద్యార్థులు భవిష్యత్ బాగుండాలి వీరు ఉన్నత చదువులకు వెళ్ళాలని ఉపాధ్యాయురాలు భాను ప్రియ ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో చౌడంపల్లి యూత్ శివ వారి సహచరులు పాల్గొన్నారు.



# కార్వేటి నగరం నుండి పచ్చికాపల్లం వరకు రోడ్డు విస్తరించాలి



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటి నగరం నుండి పచ్చికాపలం,రోడ్డు విస్తరించాలని జనసేన నియోజకవర్గ బాధ్యతలు ఏపీ మాల వెల్ఫేర్ కార్పొరేషన్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ యుగంధర్ జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్వేటి నగరం నుండి వయా పచ్చికాపల్లం, వెదురు కుప్పం, మొరవ, దేవళం పేట కొత్తపల్లి మిట్ట వరకు డబల్ రోడ్డు నిర్మించాలని, వెదురు కుప్పం మండలం మొరవ నుండి జక్క దొన మెయిన్ రోడ్డు వరకు (11 గ్రామాలకు ప్రతీ నిత్యం ఉపయోగ పడే) పాడై పోయిన బీటి రోడ్డును రెన్యూవల్ చేయాలనీ, కార్వేటి నగరం మండలం, రాజుల కండ్రిగ గ్రామం లోని ప్రాథమిక పాఠశాలను ఆదర్శ పాఠశాలగా మార్చాలని. కార్వేటి నగరం మండలం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదర్శ ఉన్నత పాఠశాల గా చేయాలనీ ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# గర్భవతులకు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలి

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** గర్భవతులు బాలింతలు పౌష్టికాహారం తీసుకుంటే తల్లి బిడ్డ క్షేమంగా ఉంటారని సిడిపిఓ పద్మ సునంద అన్నారు. కార్వేటినగరం సి డి పి ఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ అధిక శక్తినిచ్చే ఆహార పదార్థాలు పిల్లలకు ఇవ్వాలన్నారు. ఆహార తయారీ విధానాన్ని తల్లులకు వివరించారు. పిల్లల్లో ఉబ్బకాయ రాకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పిల్లలకు టెలివిజన్ సెల్ ఫోన్లు అలవాటు పడకుండా దూరంగా ఉండాలన్నారు. పిల్లలు తోటి పిల్లలతో కలిసి ఆడుకునే విధంగా తల్లిదండ్రులు ప్రోత్సహించాలన్నారు. ఇంటిదగ్గర వండిన ఆహార పదార్థాలను పిల్లలకు వండి పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో వెలుగు ఏటీఎం కవిత, వ్యవసాయ శాఖ అధికారిని హేమలత, అంగన్వాడి సూపర్వైజర్లు శ్యామిలీ ,ఇందిరా, వైద్య సిబ్బంది అంగన్వాడీ కార్యకర్తలు హెల్పర్లు బాలింతలు గర్భవతులు పాల్గొన్నారు.



# ఎస్వీయూలో ఘనంగా “ప్రపంచ ధరిత్రి దినోత్సవం”

**తిరుపతి ఎడ్యుకేషన్,మేజర్ న్యూస్:** మంగళవారం ప్రపంచ ధరిత్రి దినోత్సవాన్ని పురస్కరించుకుని,స్థానిక ఎస్వీ యూనివర్సిటీలోని" డైరెక్టరేట్ ఆఫ్ స్టూడెంట్ వెల్ఫేర్ అండ్ కల్చరల్ అఫైర్స్" విభాగం నందు ఎస్వియు, యువజన సర్వీసుల శాఖ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సంయుక్త ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వర్సిటీ ఉపకులపతి ఆచార్య సిహెచ్. అప్పారావు విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమి మన ఇల్లు లాంటిదని,భూమి నుంచే మనకు అవసరమైన నీరు గాలి ఆహారం అందుతోందని,అయితే ప్రస్తుతం ఇవన్నీ కలుషితమయ్యే పరిస్థితి ఏర్పడిందన్నారు. ఇటువంటి పరిస్థితుల నుంచి కాపాడటానికి నేటి యువతరం నడుం బిగించాలని కోరారు. వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య భూపతి నాయుడు మాట్లాడుతూ.. రైతు రసాయనిక ఎరువులు వాడటం వల్ల భూమిలో పొటాషియం సాంద్రత కోల్పోతుందని,ఆ ఆహారాన్ని స్వీకరించడం వల్ల మనిషి రకరకాల జబ్బులను ఎదుర్కోవాల్సి వస్తుందని, కావున సేంద్రియ వ్యవసాయ పద్ధతులు అలవాటు చేసుకున్నట్లయితే దిగుబడితో పాటు భూమి కాలుష్యం కూడా తగ్గుతుందన్నారు. సెట్విన్ కార్యనిర్వాహణాధికారి కే.మోహన్ కుమార్ మాట్లాడుతూ సమస్త జీవకోటి భారాన్ని మోసేది భూమి అని, ఇలాంటి భూమి పరిరక్షణపై అవగాహన కలిగి ఉండడం ఎంతో అవసరం అన్నారు. భూమిని పరిరక్షించడానికి ప్రత్యేక చర్యలు తీసుకోకుండా పరవాలేదు,కానీ హాని కలిగించడం మాత్రం మంచిది కాదని సూచించారు. డైరెక్టర్ ఆచార్య మురలీధర్ మాట్లాడుతూ 1970 నుంచి నేటి వరకు ప్రతి సంవత్సరం ఏప్రిల్ 22వ తేదీన ప్రపంచ ధరిత్రి దినోత్సవం జరుపుకుంటున్నామని, గత 54 ఏళ్లలో మనకు పూర్తి అవగాహన కలిగి పర్యావరణాన్ని కాపాడి ఉండి ఉంటే..నేడు ఈ దుస్థితి వచ్చేది కాదని అన్నారు. కార్యక్రమంలో కల్చరల్ కోఆర్డినేటర్ డాక్టర్ వివేక్, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఓవిఎస్ రెడ్డి, పరిశోధకులు, విద్యార్థినీ విద్యార్థులు, స్టాలిన్ సిబ్బంది పాల్గొన్నారు.




# అప్పుస్మా స్టేట్ జాయింట్ సెక్రటరీ డీజీ రఘుకు ఘన సన్మానం

**తిరుపతి రూరల్, మేజర్ న్యూస్:** అపుస్మ జాయింట్ సెక్రటరీ డీజీ రఘును రాయలసీమ జోనల్ ప్రెసిడెంట్ డాక్టర్ విశ్వనాథరెడ్డి, డాక్టర్ రామకృష్ణారెడ్డి డాక్టర్ వెంకటేశ్వలు తదితర ప్రముఖులు మంగళవారం ఘనంగా సన్మానించారు. స్థానిక కేటి రోడ్ విశ్వం స్కూల్ నందు జనరల్ బాడీ మీటింగ్ కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ అన్-ఎయిడెడ్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ (అప్పుస్మా )ఆధ్వర్యంలో తిరుపతి నుండి విషడోమ్ హైస్కూల్ అధినేత ఎంపిక చేయడం చాలా సంతోషం అన్నారు. అనంతరం అప్పుస్మా స్టేట్ జాయింట్ సెక్రటరీ డీజీ రఘును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి సిటీ యూనియన్ నాయకులు సంగరాజు భాస్కరరాజు, ఓంప్రకాష్, సుబ్రహ్మణ్యం రెడ్డి, శ్రీధర్ రెడ్డి, ఎస్.ఎం.భాష, భాస్కరరాజు, డిస్టిక్ నాయకులు రవీంద్రనాథ్ రెడ్డి, గీతం విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



# ప్రాంగణ ఎంపికల్లో కళాశాల విద్యార్థులకు ఉద్యోగాలు

**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం డిగ్రీ కళాశాల ప్రాంగణ ఎంపికల్లో విద్యార్థులకు ఉద్యోగాలు ఎంపికైనట్లు కళాశాల చైర్ పర్సన్ శాంతా నాగరాజు, వైస్ చైర్మన్ సునీల్ రాజ్, సెక్రటరీ సాగర్ రాజ్ లు తెలిపారు. కుప్పం డిగ్రీ కళాశాలలో బెంగళూరుకు చెందిన ఆర్ డి జి టెక్ సంస్థ వారు మంగళవారం ప్రాంగణ ఎంపిక నిర్వహించారు. ఈ ఎంపికల్లో బీ.కాం, బిబిఏ, బిఎస్సి విభాగాలకు చెందిన పలువురు విద్యార్థులు పాల్గొన్నారు. ఈ ఎంపికల్లో గ్రూప్ డిస్కషన్ ,వ్యక్తిత్వ పరీక్ష ,హెచ్ఆర్ రౌండ్ అనే మూడు విడతల్లో విద్యార్థులు ఎంపిక జరిగిందని తెలిపారు. ఈ ప్రక్రియలో తొమ్మిది మంది విద్యార్థులు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డి సుధారాణి, ప్లేస్మెంట్ ఆఫీసర్ ఎం పార్ధిబన్, సంస్థ ప్రతినిధి బాబా ఫక్రుద్దీన్లు తెలిపారు. ఎంపికైన విద్యార్థిని విద్యార్థులను కళాశాల చైర్పర్సన్ శాంతా నాగరాజు, వైస్ చైర్మన్ సాగర్ రాజులు అభినందించారు.



# మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్ శిక్షణ

**నగరి, మేజర్ న్యూస్:** నగరి పురపాలకసంఘం పరిధిలోని కీళ్ళపట్టు వార్డు సచివాలయ కార్యాలయానికి సమీపములో గల శివాలయం ఎదురుగా యుండు హాలు నందు తేది:23.04.2025న ఉదయం 10.00 గంటలకు బిసి కార్పొరేషన్, చిత్తూరు వారిచే నగరి పురపాలకసంఘము పరిధిలో గల మహిళలకు ఉచితముగా కుట్టుమిషన్ నేర్పించు కార్యక్రమును నగరి శాసనసభ్యులు గాలి భానుప్రకాష్ ఆద్వర్యములో నిర్వహించబడును. కావున సదరు కార్యక్రమమునకు మున్సిపల్ చైర్మెన్, వైస్-చైర్మెన్లు, వార్డు కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, మెప్మా సిబ్బంది, వార్డు సచివాలయ సిబ్బంది, కార్యాలయ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు అందరు హాజరై కార్యక్రమును జయప్రదం చేయవలసినదిగా కోరడమైనది.



# బాలుర ఉన్నత పాఠశాలలో పలు అభివృద్ధి కార్యక్రమాలు



**నాయుడుపేట, మేజర్ న్యూస్:** నాయుడుపేట బాలుర ఉన్నత పాఠశాల నందు విద్యార్థులు మధ్యాహ్నం భోజనం సమయంలో విద్యార్థులు తినే ఆహారంలో చెట్లలో నుండి ఆకులు పడుతున్నాయని,అదేవిధంగా నీళ్ల ట్యాంకు లేక ఇబ్బంది పడుతున్నామని, పిల్లలకు భోజన వసతి ఏర్పాటు చేసే వంటశాల నందు కుళాయిలు లేక,విద్యార్థులు టాయిలెట్ రూమ్ నందు వసతులు సరిగా లేవని స్కూల్ ఉపాధ్యాయులు రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ జయరాజు గోపాల్ దృష్టికి తీసుకురావడం జరిగింది. వెంటనే నాయుడుపేట రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో బెస్ట్ రన్నర్స్ యూఎస్ఏ వారి ఆర్థిక సహాయంతో భోజనం చేయుటకు పరిశుభ్రంగా ఉండే విధంగా రేకుల షెడ్డు, వాటర్ ట్యాంక్,వంటసాలకు వాటర్ కలెక్షన్, విద్యార్థుల టాయిలెట్స్ మరమ్మత్తులు చేయడం జరిగినది. ఈ సందర్భంగా రోటరీ ప్రెసిడెంట్ జయరాజ్ గోపాల్ మాట్లాడుతూ మా రోటరీ క్లబ్ తరఫున ముందుగా విద్యకు, వైద్యానికి, ఒంటరి మహిళ ఆర్థిక అభివృద్ధికి, చేయూతనిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ పెసల జయరాజు గోపాల్, సెక్రెటరీ రామ్మోహన్, చంద్రశేఖర్, మునగాల కృష్ణారావు, ఉదయ్ శంకర్, బట్టా సుబ్రమణ్యం, సుబ్రమణ్యం, హరిబాబు, శశిధర్, సంజయ్ కుమార్, రోటరీ క్లబ్ సభ్యులు పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ నివారించు .. భూమిని రక్షించు..



**గుడిపాల, మేజర్ న్యూస్:** స్థానిక సిఎన్ఆర్ కళాశాలలో ధరిత్రిదినోత్సవం వేడుకలు ఘనంగా జరుపబడ్డాయి. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన కళాశాల వ్యవస్థాపకులు లోకేష్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా లోకేష్ రెడ్డి మాట్లాడుతూ భూమిని కలుషితం చేయకుండా జాగ్రత్తగా కాపాడుకోవాలన్నారు. భూమి మీద కొన్ని లక్షల జీవరాశులు నివసిస్తాయన్నారు. భూమిని కాపాడు జీవితాన్ని కాపాడు అనే నినాదంతో ప్రతి ఒక్కరు ముందుకు సాగాలన్నారు. భూమి లేకపోతే జీవితం లేదన్నారు. భూమి మీద చెట్లను పెంచి ఆరోగ్యకరమైన జీవితాన్ని అలవర్చుకోవాలన్నారు. ప్లాస్టిక్ను నివారించి ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మించాలన్నారు. ప్లాస్టిక్ వస్తువుల వాడటం వలన భూమి కలుషితమవుతుందన్నారు. ప్రతి ఒక్కరూ ఒక మొక్కను నాటి ఆరోగ్యకరమైన సమాజాన్ని స్థాపించాలన్నారు. తదనంతరం కార్యక్రమంలో భాగంగా ప్రతిజ్ఞ చేసి ,ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ రామచంద్ర ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి అర్జున్, ఎన్సిసి కేర్ టేకర్ హేమంత్ కుమార్, అధ్యాపకులు రంజిత్ కుమార్ జోయల్ , ఉపాధ్యాయులు కోదండమ్ అనురాధ జయ కుమారి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంజనీరింగ్ విద్యార్థి కుటుంబానికి ఆర్థిక సాయం

**గుడిపాల, మేజర్న్యూస్:** మండలంలోని రామభద్రపురం గ్రామపంచాయతీకి చెందిన ఈ





ధనుంజయలు కుమారుడు చాణిక్యవర్మ (వయస్సు 22 సం) వేము ఇంజనీరింగ్ కళాశాలలో చదువుతున్న విద్యార్థి గత 19.04 25 వతేదీ శనివారము సాయంత్రము గుడిపాల మండల కేంద్రము నందు ద్విచక్ర వాహనం ప్రమాదంలో తీవ్ర గాయాల పాలయ్యాడు. స్థానికుల వెంటనే స్థానికుల సహాయంతో అతన్ని చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందించారు చికిత్స పొందుతూ సోమవారం రాత్రి తుది శ్వాస విడిచారు. చాణిక్యవర్మ పార్థివ దేహాన్ని సందర్శించి ఘన నివాళులర్పించి వారి తల్లిదండ్రులను ఓదార్చి ఆర్థిక సహాయాన్ని అందించిన జిజిఎం చార్ డబల్ ఫౌండేషన్ కార్యనిర్వాహకులు గురుజాల చెన్నకేశవ నాయుడు రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి గోళ్ళ హేమాద్రి నాయుడు మాజీ సర్పంచ్ గోళ్ళ రవి నాయుడు మాజీ ఎంపీటీసీ రాజా పాల్గొన్నారు.

## హజ్ యాత్రికులకు ఉచిత వ్యాక్సినేషన్



**చిత్తూరు అర్బన్, మేజర్న్యూస్:** హజ్ యాత్రకు వెళుతున్న ముస్లింలకు మంగళవారం చిత్తూరు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సుధారాణి ఆధ్వర్యంలో నగరం లోని టెలిఫోన్ కాలనీ నందు గల అర్బన్ హెల్త్ సెంటర్ నందు జిల్లా వ్యాప్తంగా హజ్ యాత్రికులు 74 మందికి ఉచితంగా వ్యాక్సినేషన్ నిర్వహించి సర్టిఫికెట్లు అందించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సుధారాణి మాట్లాడుతూ హజ్ యాత్రికుల కోసం ప్రభుత్వం ఉచిత వ్యాక్సినేజేషన్ అందించడం జరిగిందని, హజ్ యాత్రకు వెళ్లే ముస్లిం సోదరులు తప్పక ఈ సర్టిఫికెట్స్ ను వెంట తీసుకువెళ్లాలని తెలిపారు ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ డి ఐ ఓ డాక్టర్ అనిల్ కుమార్, స్టేట్ అబ్జర్వర్ నూరుద్దీన్, హజ్ కమిటీ చైర్మన్ ఉబైద్ షరీఫ్, అపోలో స్పెషలిస్ట్ డాక్టర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## వాకాటి సాహితీ రెడ్డికి వివాహ శుభాకాంక్షలు తెలిపిన పేట టిడిపి నేతలు



**నాయుడుపేట, మేజర్న్యూస్:** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ వాకాటి నారాయణరెడ్డి కుమార్తె సాహితీ రెడ్డికి నాయుడుపేట తెలుగుదేశం పార్టీ నాయకులు వివాహ మహోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. మంగళవారం వారు హైదరాబాదులోని వాకాటి నారాయణరెడ్డి నివాసంలో వాకాటి నారాయణరెడ్డి,ఆయన కుమార్తె సాహితీ రెడ్డిలను నాయుడుపేట పట్టణానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు పొట్లపూడి రాజేష్,నాగిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, మైలారి రాజశేఖర్ లు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు వాకాటి సాహితీ రెడ్డికి వివాహ మహోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

## పదవ తరగతి విద్యార్థులకు ముందస్తు శుభాకాంక్షలు తెలిపిన ఎంపీడీఓ



**కార్వేటినగరం మేజర్న్యూస్:** రాష్ట్రవ్యాప్తంగా రేపు విడుదల అయ్యే పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో ప్రతి ఒక్క విద్యార్థి మంచి మార్కులతో ఉత్తీర్ణత అవ్వాలని కోరుకుంటున్నాం. పరీక్షల ఫలితాలు జీవితంలో ఒక మెట్టు నుండి ఇంకో మెట్టు కు ఎక్కే మార్గమే తప్ప అదే జీవితం కాదు. కొన్ని సందర్భాల్లో స్వల్ప మార్కులతో ఉత్తీర్ణత కాలేకపోయినప్పటికీ అధైర్య పడకుండా ముందుకు సాగేలా విద్యార్థులు ఆలోచించాలని కోరుచున్నాను. కొన్ని సబ్జెక్టులో ఉత్తీర్ణత కాకపోయినా నెలలోపులే తిరిగి పరీక్ష రాసుకునే అవకాశం ఉన్న విషయాన్ని విద్యార్థులు మరువకూడదు ఎటువంటి అవాంఛనీయ ఘటనలకు పాల్పడకుండా మనోధైర్యంతో ముందుకు సాగాలి. ఎంపీడీవో చంద్రమౌళి అన్నారు.

## పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో 55వ వరల్డ్ ఎర్త్ డే వేడుక

**తిరుపతి బ్యూరో, మేజర్న్యూస్:** శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం లో 55వ వరల్డ్ ఎర్త్ డే వేడుకలు జరిగాయి. కమ్యూనిటీ నాచురల్ ఫామింగ్ తిరుపతి డిస్టిక్ ప్రాజెక్టు మేనేజర్ షణ్ముగం ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రకృతి వ్యవసాయ విధానాలు భూమికి జీవం పోస్తాయని పర్యావరణ పరిరక్షణకు ఇది సహజమైన మార్గమని ప్రకృతితో అనుసంధానమైన జీవనశలిని అవలంబించుకోవాలని అన్నారు. భూమి ఆరోగ్యం గా ఉంటే మానవ జాతి ఆరోగ్యం గా ఉంటుందని చెప్పారు. అనంతరం గౌరవ అతిథిగా విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటీ నాచురల్ ఫామింగ్ అడిషనల్ డిస్టిక్ ప్రాజెక్టు మేనేజర్ డాక్టర్ పట్టాభి రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు రసాయన రహిత వ్యవసాయాన్ని ప్రోత్సహించే దిశగా గ్రామీణ ప్రాంతాలలో అవగాహన కల్పించాలని కాలుష్య రహిత సమాజం నిర్మించుకోవలసిన బాధ్యత యువత దేనని కోరారు. అనంతరం సోషల్ సైన్సెస్ డీన్ ప్రొఫెసర్ విజయలక్ష్మి మాట్లాడుతూ పర్యావరణ దినోత్సవం అనే మాట విన్న ప్రతీసారీ మనసుకు ఒక అందమైన పుష్పం, రుచికరమైన పండ్లు, ఆరోగ్యకరమైన కూరగాయలు గుర్తుకు వస్తాయని, ఈ భూమి మనందరినీ పోషించే తల్లి లాంటిదనీ





మనం ఈ భూమిని ప్రేమగా, జాగ్రత్తగా సంరక్షించుకోవాలనీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఎన్.ఎస్.ఎస్, బ్యూరో కోఆర్డినేటర్ ప్రొఫెసర్ లలిత కుమారి మాట్లాడుతూ పచ్చదనం, పరిశుభ్రత, జీవ వైవిధ్యం కలిగిన సమాజాన్ని మన భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత మనపై ఉందనీ గుర్తు చేశారు. ఈ కార్యక్రమ సమన్వయకర్తలు డాక్టర్ నీరజ, డాక్టర్ సుజాత మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రకృతి వ్యవసాయం సుస్థిరమైన జీవన విధానాలపై విద్యార్థినులలో అవగాహన పెంపొందించడమే ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. కార్యక్రమంలో 150 మందికి పైగా విద్యార్థులు పాల్గొన్నారు కార్యక్రమం అనంతరం పర్యావరణ పరిరక్షణకై కృషి చేస్తామంటూ ప్రతిజ్ఞ తీసుకోవడం జరిగింది.

## ట్రాక్టర్- కారు ఢీకొన్న ప్రమాదంలో ఇరువురికి తీవ్ర గాయాలు

**దొరవారిసత్రం, మేజర్న్యూస్ :** దొరవారిసత్రం మండల పరిధిలోని కలకత్తా- చెన్నై జాతీయ రహదారి టపాఇండ్ల సమీపంలో ట్రాక్టర్ ను కారు ఢీకొన్న ప్రమాదం మంగళవారం జరిగింది. ఈ సంఘటనలో ట్రాక్టర్ డ్రైవర్ గురవయ్యకు,కారు నడుపుతున్న యజమాని కృష్ణ చంద్ (58) గాయాలకు గురయ్యారు. వీరిని వైద్య సేవల నిమిత్తం సూళ్లూరుపేట సామాజిక వైద్యశాలకు స్వర్ణ టోల్ ప్లాజా అంబులెన్స్ వాహనంలో తరలించారు. వివరాల మేరకు దొరవారుసత్రం వైపు నుండి ఇసుకలోడుతో ట్రాక్టర్ సూళ్లూరుపేట వైపు వెళుతూ వాహనాన్ని పక్కకు తీసే క్రమంలో విజయవాడ నుండి చెన్నై వెళ్తున్న కారు వేగంగా ఢీకొనడంతో ట్రాక్టర్ ఇంజన్ అదుపు తప్పు పడిపోయి, కారు ముందు భాగం నుజ్జు కావడంతో వాహనం నడుపుతున్న కారు యజమాని రక్త గాయాలకు గురై డ్రైవింగ్ సీటు నుండి ఇరుక్కుని బయటకు రాలేకపోయాడు. స్థానికులు ఆ వ్యక్తిని అడ్డంకులు తొలగించి బయటకు తీశారు. వెనుక సీట్లో ఉన్న భార్య పల్లవికు చిన్న పాటి గాయాలు, కొంత భయాందోళనకు గురికావడంతో స్థానికులు ఆమెను సముదాయించి బయటకు తీశారు. కారులో వెళ్తున్న దంపతులు విజయవాడ వాసులుగా గుర్తించారు విరు చెన్నై ఎయిర్ పోర్టుకు వెళ్లి కుమార్తెను తీసుకురావడానికి వెళ్తుండగా మార్గమధ్యంలో ఈ సంఘటన జరిగింది. ఈ సంఘటన తెలుసుకున్న దొరవారిసత్రం ఎస్సై అజయ్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.







## వేనాడు, భీములవారి పాలెం పాఠశాలలను కొనసాగించాలి



**తడ, మేజర్ న్యూస్:** మండలంలో ఉన్న వేనాడు బీముల వారి పాలెం పాఠశాలలను యధావిధిగా కొనసాగించి ఆ పాఠశాలలను ప్రాథమికోన్నత పాఠశా లలు గా కొనసాగించా లని తడ మండల ఏపీటీఎఫ్ ఉపాధ్యాయ బృందం స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ విజయశ్రీకి వినత పత్రం అందజేశారు. ఉపాధ్యాయ బృందం సమర్పించిన వినతి పత్రానికి ఎమ్మెల్యే స్పందించి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. అంతేకాకుండా తడ మండలానికి చెందినటువంటి వేనాడు మరియు బీవీ పాలెం పాఠశాల ప్రధానోపాధ్యాయులతో పాటు ఏపీటీఎఫ్ తడ ఉపాధ్యాయులు అందరూ కలిసి ఇటీవల జరుగుతున్నటువంటి పాఠశాల పునర్వ్యవస్థీకరణలో భాగంగా దీవుల్లో ఉన్నటువంటి ఈ రెండు పాఠశాలలో ఎక్కువ మంది విద్యార్థులకు అందుబాటులో ఉన్నారని ఈ రెండు ప్రాథమికోన్నత పాఠశాలను తొలగించినట్లయితే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనవలసి వస్తుంది అని, ముఖ్యంగా వేనాడు లాంటి గ్రామాల్లో 20 కిలోమీటర్లు ప్రయాణం చేసి సూళ్లూరుపేట వస్తే గాని ప్రాథమికోన్నత పాఠశాల అందుబాటులో ఉండదని, అదేవిధంగా బీవీ పాలెం లో దీవుల నుంచి పడవల ద్వారా ప్రయాణం చేసి అనేక మంది విద్యార్థులు బీవీ పాలెం పాఠశాలకు చేరుకోవాలని కాబట్టి ఇక్కడ ఉన్నటువంటి ప్రత్యేక పరిస్థితుల దృష్ట్యా మోడల్ ప్రైమరీ స్కూళ్లుగా కాకుండా ఈ రెండు పాఠశాలను తిరిగి యదా స్థితి కొనసాగిస్తూ ప్రాథమికోన్నత పాఠశాలలుగా మార్చాలని ఉపాధ్యాయులు అభ్యర్థించారు. ఎమ్మెల్యే ఉపాధ్యాయ్యులతో దాదాపు గంట పాటు చర్చలు జరిపి అన్ని విషయాలు కూలం కుశంగా విని పరిశీలించి కచ్చితంగా ప్రభుత్వానికి నివేదిక అందిస్తానని తగిన మార్పులు ఉండే విధంగా తన వంతు ప్రయత్నం చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ తరఫున ఉస్మాన్ బాషా,రమణయ్య,సుధాకర్ రెడ్డి,రఘురామయ్య,గంగాధర్ , గిరి వేనాడుస్కూల్ హెడ్మాస్టర్ మమత, బీవీ పాలెం హెడ్మాస్టర్ మాల కొండయ్య, పాల్గొన్నారు.

## ఘనంగా నాగిరెడ్డిపల్లి పాఠశాల వార్షికోత్సవం



**పెద్దపంజాణి, మేజర్ న్యూస్:** మండలం నాగిరెడ్డిపల్లి మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల వార్షికోత్సవ వేడుకలు మంగళ వారం ప్రధానోపాధ్యాయులు బాబురెడ్డి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు బాబురెడ్డి మాట్లాడుతూ పాఠశాల స్థాయిలోనే విద్యార్థులు శ్రద్ధతో చదువుకోవాలని జ్ఞాన సముపార్జనే విద్యార్థి అంతిమ లక్ష్యంగా ఉండాలనన్నారు. చదువుతో పాటు సంస్కృతి, సంస్కారం, సంప్రదాయాలను విద్యార్థులు నేర్చుకొని పాటించాలని, జ్ఞానాన్ని భావితరాలకు అందించే వారదులుగా నిలబడాలని పిలుపునిచ్చారు. నాగిరెడ్డిపల్లి పాఠశాల ఉపాధ్యాయుల సమన్వయంతో అహర్నిశలు శ్రమించి ప్రాథమికోన్నత స్థాయి నుంచి ఉన్నత పాఠశాలగా ఉన్నతి పొందడం గర్వంగా ఉందన్నారు. వార్షికోత్సవం సందర్భంగా విద్యార్థులకు బహుమతులు అందించి, పూర్వ విద్యార్థుల సమక్షంలో 25 సంవత్సరాలుగా పని చేసిన ఉపాధ్యాయులందరిని ఘనంగా సత్కరించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు చూపరులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మీనాక్షి, వాణిశ్రీ, మాధవన్,అంజప్ప, గంగాధరం,రాజేష్ బాబు,అజయ్, పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ మేఘన,గ్రామస్థులు, భూపతి, సుబ్రమణ్యం రెడ్డి,రామచంద్ర, లక్ష్మయ్య,శివన్న,త్యాగరాజులు పాల్గొన్నారు.

## సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



**కార్వేటినగరం మేజర్న్యూస్:** కార్వేటినగరం మేజర్ పంచాయతీ కుమారగిరిపై వెలసిన వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో మంగళవారం ఉదయం స్వామి అమ్మవార్లకు అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పోషణ్ పక్వాడను పట్టిషంగా అమలు చేయాలి



(మొదటిపేజీ తరువాయి)

బాధపడడం, శారీరక, మానసిక పెరుగుదల నిలిచిపోవడం వంటి సమస్యలకు గురికావాల్సి ఉంటుందన్నారు. నోడల్ డిపార్ట్మెంట్ అయినా మహిళా శిశుసంక్షేమ శాఖ వారు అంగన్వాడి స్థాయిలో అందరినీ సమన్వయం చేసుకొని పోషకాహారంపై అవగాహన కల్పించాలన్నారు. 1000 రోజులు అయిన గర్భం దాల్చిన నుంచి బిడ్డ పుట్టిన 2 సంవత్సరాల లోపు వరకు గల పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని తెలిపారు. గర్భం దాల్చినప్పటి నుంచి స్కానింగ్, హిమోగ్లోబిన్ చెకప్, టీకాలు వేయించుకోవడం, ఐరన్ ఫోలిక్ మాత్రలు వాడడం చర్యల వలన ఆరోగ్య ఆరోగ్యకరమైన బిడ్డకు జన్మనిచ్చే అవకాశం ఉంటుందని తెలిపారు. అంగన్వాడి కేంద్రాల్లో ఇచ్చే పౌష్టికాకార కిట్స్ వారు సద్వినియోగం చేసుకుంటున్నారో లేదో ఎప్పటికప్పుడు సరిచూసుకోవాల్సిన బాధ్యత అంగన్వాడి కార్యకర్తలని తెలిపారు. ఆశ, ఏఎన్ఎం వర్కర్లు వారి పరిధిలోని గర్భందాల్చిన మహిళలకు పౌష్టికాహారం గురించి తెలియజేయాలని వారి పాత్ర ముఖ్య మైందన్నారు. సాధారణ ప్రసవాలు జరిగేలా ప్రత్యేక కౌన్సిలింగ్ ఇస్తూ హైరిస్క్ కేసులనుగుర్తించి ప్రత్యేక దృష్టి పెట్టాలనీ సంబంధిత శాఖల వారు చూడాలన్నారు. వయసు మరియు ఎత్తుకు తగిన బరువు కంటే ఎక్కువ బరువు ఉండటం వలన పిల్లలు ఊబకాయంకు గురవుతారని ఆహారపు అలవాట్ల మీద ప్రత్యేక శ్రద్ధచూపాలన్నారు. గర్భవతి రెండు నెలల డెలివరీకి ముందే ఏ హాస్పిటల్లో డెలివరీ చేసుకోవాలో మ్యాపింగ్ చేసుకోవాలన్నారు. మ్యాపింగ్ చేసుకోవడం వలన సంబంధిత హాస్పిటల్లో సాధారణ సుఖ ప్రసవమయ్యే అవకాశం ఉంటుందన్నారు.



జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిని మాట్లాడుతూ పోషణ్ పక్వాడ కార్యక్రమంలో భాగంగా గర్భవతులు, బాలింతలు, యుక్త వయసు పిల్లలు, చిన్న పిల్లల్లో పోషకాహార లోపం లేకుండా చేయడమే లక్ష్యంగా అనేక పోషకాహార కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. గర్భవతిగా ఉన్నప్పటి నుంచి తిరిగి తల్లి అయ్యేంతవరకు అన్ని రకాల సౌకర్యాలు, వారిలో పోషణ స్థితిని పెంపొందించే దిశగా అన్ని రకాల చర్యలు చేపడుతున్నామన్నారు. చిన్నపిల్లలకు 6నెలల వరకు తల్లిపాలు తాగించడం వంటి అలవాటు చేయించాలని గ్రామస్థాయి వరకు అనేక కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందన్నారు. ఈ నెల ఏప్రిల్ 8 నుంచి 22 వరకు గ్రామస్థాయిలో స్థానికంగా ఉండే మహిళా సంఘాలు, హెల్త్ సమన్వయంతో ఆరోగ్య స్థితిని తెలుసుకొనేలా అనే కార్యక్రమం నిర్వహించారు. కలెక్టర్ గర్భవతులకు సీమంతం, చిన్నపిల్లలకు అన్నప్రాసన కార్యక్రమం తర్వాత శిశు సంక్షేమ శాఖ వారు ఏర్పాటు చేసిన చిరుధాన్యాల స్టాల్ ను పరిశీలించి డిపార్ట్మెంట్ వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ బాలకృష్ణ నాయక్, డిఏఓ శాంతకుమారి, ఆర్డబ్ల్యూఎస్ అధికార విజయకుమార్ అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.



# జాతీయ రహదారులు, రైల్వే ప్రాజెక్టుల నిర్మాణపనులు త్వరితగతిన పూర్తి చేయాలి : కలెక్టర్


**తిరుపతి బ్యూరో, మేజర్న్యూస్:** జాతీయ రహదారులు, రైల్వే ప్రాజెక్ట్ పనులు సంబంధించిన పలు భూ సంబంధిత పెండింగ్ నిర్మాణ పనులను ప్రణాళిక భద్దంగా వేగవంతంగా పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ తెలిపారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్లోని సమావేశ మందిరంలోజాతీయ రహదారులకు, రైల్వే ప్రాజెక్ట్ పనులు సంబంధించిన పలు భూ సంబంధిత పెండింగ్ అంశాలు, నిర్మాణ పురోగతి పనులపై జిల్లా కలెక్టర్ వర్చువల్ విధానంలో నేషనల్ హైవే పీడీలు, గూడూరు సబ్ కలెక్టర్ రాఘువేంద్ర మీనా, సూళ్లూరుపేట, శ్రీకాళహస్తి ఆర్డీఓలు, కిరణ్మయి, భానుప్రకాష్ రెడ్డి సంబంధిత మండలాల తహసీల్దార్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ తిరుపతి జిల్లాలో జాతీయ రహదారుల అభివృద్ధి కొరకు చేపడుతున్న జాతీయ రహదారుల నిర్మాణ పనులు, రైల్వే ప్రాజెక్ట్స్ పనులు పురోగతిలో ఉన్న రేణిగుంట ,పూడి, గూడూరు, రేణిగుంట, పాకాల, తిరుపతి టౌన్ సంబంధించిన రైల్వే ప్రాజెక్టు పనులను వేగవంతం చేయాలన్నారు. నడికుడి శ్రీకాళహస్తి రైల్వే ప్రాజెక్టు పనులకు సంబంధించి భూసేకరణ పనులు పూర్తయ్యాయని తెలిపారు. ఆరులైన్లు రహదారులు నిర్మాణం, తిరుపతి బైపాస్ వేగవంతం చేయాలని, రేణిగుంట నుండి చెన్నై వరకు 4లేన్ల రహదారుల పనులు పూర్తి చేయాలని భూ సేకరణకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. ప్యాకేజీ 2,3,4 జాతీయ రహదారి పనులు సాగరమాల కింద చేపట్టిన వాటిని పెండింగ్ లేకుండా రెవెన్యూ డివిజనల్ అధికారులు నేషనల్హైవే అధికారులతో సమన్వయంతో చేసుకొని నాణ్యతతో పనులుపూర్తి కావాలన్నారు. రేణిగుంట, తిరుచానూరు రైల్వేలైన్లో భాగంగా భూసేకరణ పనులను సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే తిరుపతి రేణిగుంట బైపాస్ సంబంధించిన పెండింగ్ భూ సమస్యలను పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని ఆర్డీఓలను ఆదేశించారు. ఈ సమావేశంలో నేషనల్ హైవే పీడీలు తిరుపతి వెంకటేష్, నెల్లూరు ఎంకే చౌదరి, డెప్యూటీ తహసీల్దార్ భాస్కర్, సిబ్బంది పాల్గొన్నారు.




# చిలమత్తూరు వాసి ఐఎఫ్ఎస్కి ఎంపిక

(మొదటిపేజీ తరువాయి)


శిక్షణలో ఉన్నారు. తదనంతరం జరిగిన ఎంపికల్లో 154వ ర్యాంకుకు ఎంపికవడంతో ఐఎఫ్ఎస్కు ఎంపికైనట్లు తల్లిదండ్రులు నెల్లూరు శ్రీనివాసరావు-సరస్వతిలు పేర్కొన్నారు. నాయుడుపేట మండలం చిలమత్తూరు గ్రామానికి చెందిన సాదారణ మధ్య తరగతి కుటుంబానికి చెందిన శ్రీనివాసరావు చిల్లకూరులో నివాసం ఉంటూ మండలంలోని గుమ్మళ్లదిబ్బ గ్రామంలో సోషల్స్కూల్ అసిస్టెంట్గా పని చేస్తుండగా తల్లి వైద్య ఆరోగ్యశాఖలో పని చేస్తున్నారు. ఐఎఫ్ఎస్కు ఎంపికైన సాయితేజ, తల్లిదండ్రులకు అభినందనలు వెల్లువెత్తాయి.



# సృష్టిలో విలువైన వస్తువులు పుస్తకాలే

(మొదటిపేజీ తరువాయి)

గుర్తింపును తెచ్చుకున్నారు. ఇటీవల మరణించిన తన తల్లి పైనేని మునెమ్మ దశదినకర్మకు విచ్చేసిన వారందరికీ కూడా ప్రత్యేకంగా ముద్రించిన పెద్దబాలశిక్ష పుస్తకాలను అందించి కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టి పలువురికి స్ఫూర్తిగా నిలిచారు. పిల్లలు నీతి పద్యాలు నేర్చుకుంటే ధారణ శక్తితో పాటు విలువలు అలవడుతాయని భావించి తానే సొంత నిధులతో అంచలంచెలుగా లక్ష 20వేల నీతి పద్యాల పుస్తకాలను ముద్రించి నాలుగు రాష్ట్రాల పరిధిలో పంచిపెట్టారు. తెలుగువారి విజ్ఞాన సర్వస్వంగా భావించే పెద్దబాలశిక్ష పుస్తకాలను పెద్దవి చిన్నవి కలుపుకొని పదివేల పుస్తకాలను కొని ఇప్పటివరకు పంచిపెట్టారు. వీటితో పాటు బొమ్మల భారతం, బొమ్మల రామాయణం, బొమ్మల భాగవతం, బొమ్మల పంచతంత్ర కథలు, బాల భారతం, చందమామ కథలు, హరికిషన్ కథలు, శతక పుస్తకాలు, జీవిత చరిత్రలు, అక్బర్ బీర్బల్ కథలు, నసీరుద్దీన్ కథలు, తెనాలి రామకృష్ణ కథలు, నాయకుల జీవిత చరిత్రలు, శాస్త్రవేత్తలు జీవిత చరిత్ర లు లాంటి పుస్తకాలు 30వేలకు పైగా ఈ దశాబ్ద కాలం లో పంచిపెట్టారు. పాఠశాలల్లో ప్రార్థనలో వినియోగించుకోవడానికి వీలుగా తాను రూపొందించిన జ్ఞాన దీపాలు పుస్తకాలను నాలుగువేలు, తాను రచించిన తులసాకులు, తులసి రసాలు, తులసి పుష్పాలు పుస్తకాలను 6వేలు పుస్తకాలు పంచిపెట్టారు. ఇలా పుస్తకా లు పంచిపెట్టి ఊరుకోకుండా తరచుగా పిల్లలకు వీటిపై పోటీలు నిర్వహించి బహుమతులు అందిస్తున్నారు. పోటీలలో బహుమతులు సాధించాలన్న తపనతో పిల్లలు చదవటంను అలవాటుగా మార్చుకుంటున్నారు. వీరి కృషిని గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేతుల మీదుగా విశ్వావసు నామ ఉగాది పురస్కారాన్ని అందించింది. ప్రపంచ పుస్తక దినోత్సవం సందర్భంగా నిరంతరం పుస్తకాలు పంచిపెడుతూ విలువలతో కూడిన విజ్ఞానదాయక సమాజ నిర్మాణానికి కృషి చేస్తున్న తులసినాథం నాయుడు, పుష్ప దంపతులను గురించి తెలుసుకుని వీరి స్ఫూర్తితో మరింత మంది ముందుకు రాగలరని ఆశిద్దామన్నారు.






జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.
కె.సురేష్బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

# సీఎం చంద్రబాబును కలిసిన బీజేపీ నేత విష్ణు వర్ధన్ రెడ్డి



**తిరుపతి ఎడ్యుకేషన్,మేజర్ న్యూస్:** మంగళవారం బీజేపీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు యస్.విష్ణు వర్ధన్ రెడ్డి ఢిల్లీ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఇటీవల 75వ జన్మదినం జరుపుకున్న ముఖ్యమంత్రికి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ యొక్క ప్రజా జీవితంలో 20 సంవత్సరాల విశిష్ట సేవలను విశ్లేషించిన ప్రత్యేక పుస్తకాన్ని ఆయనకు బహూకరించారు. ఈ సందర్భంగా ఢిల్లీ లో మీడియా ప్రతినిధులతో మాట్లాడిన విష్ణు వర్ధన్ రెడ్డి..మే 2న ప్రధాని మోదీ అమరావతి పర్యటనలో భాగంగా దాదాపు రూ.50 వేల కోట్ల నిధులతో ప్రారంభం కాబోతున్న అభివృద్ధి కార్యక్రమాలు రాష్ట్ర ప్రజలకు ఎంతో శుభసూచకమై ఉంటాయి.అమరావతిని ఆంధ్రప్రదేశ్ ప్రజల స్వప్న నగరంగా అభివృద్ధి చేయడానికి ముఖ్యమంత్రి పట్టుదలతో పాటు,ప్రధానమంత్రి మోదీ సహకారం కూడా కీలకంగా ఉండన్నారు. అలాగే ముఖ్యమంత్రి ఇటీవల ప్రవేశపెట్టిన పి4 పథకం పేదల అభివృద్ధికి మార్గదర్శకంగా నిలుస్తుందన్న విశ్వాసాన్ని వ్యక్తం చేశారు.ఈ పథకం ధనవంతుల సహకారంతో పేదల జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే లక్ష్యంగా రూపొందించబడిందని పేర్కొన్నారు.ఇది పేదరిక నిర్మూలనలో గేమ్ ఛేంజర్ అవుతుందని అభిప్రాయపడ్డారు.బీజేపీ, మరియు కేంద్ర ప్రభుత్వ సహకారం నేడు రాష్ట్ర అభివృద్ధికి ఎంతో ఉపయోగపడుతుందని రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం తక్కువ సమయంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతోందని,రానున్న రోజుల్లో ఇది ఇంకా మరింత వేగంగా అభివృద్ధి ముందుకు సాగుతుందని స్పష్టం చేశారు.



## గ్రామ దేవత శ్రీ బంగారమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటి నగరంలో వెలసిన గ్రామ దేవత శ్రీ బంగారమ్మ ఆలయంలో మంగళవారం ఉదయం అమ్మవారికి పాలు పెరుగు తేనె హరిద్రవం పసుపు చందనం కూడిన అభిషేకం నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయ వద్ద మహిళలు భక్తిశ్రద్ధలతో పొంగుల్లో పెట్టి నైవేద్యం సమర్పించి రాహుకాలం పూజలు కుంకుమార్చనలు దీపారాధన నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు కోప్పేటి ప్రసాద్, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు రంగనాథ మొదలియార్, కమిటీ సభ్యులు, భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నేడు విద్యుత్‌కు అంతరాయం

**పెళ్లకూరు, మేజర్ న్యూస్ :** నేడు మండలంలోని 33/11 కెవి విద్యుత్ ఉపకేంద్రం నందు మరమ్మత్తులు కారణంగా విద్యుత్తు అంతరాయం కలుగుతుందని విద్యుత్ శాఖ ఏఈ సురేష్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ మరమ్మత్తుల కారణంగా మండలంలోని నేడు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు పెళ్లకూరు , కొత్తూరు, టెంకాయ తోపు, చావాలి, చిల్లకూరు, జీలపాటూరు తదితర గ్రామాలకు విద్యుత్ అంతరాయం కలుగుతుందని వారు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రజల సహకరించాలని వారు కోరారు.

## ఘనంగా పాఠశాలలో వార్షికోత్సవం



**పలమనేరు, మేజర్ న్యూస్:** మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల పత్తికొండ నందు పాఠశాల వార్షికోత్సవం నిర్వహించటం జరిగింది. ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు మాట్లాడుతూ 5వ తరగతి నుండి 6వ తరగతికి వెళుతున్న విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదల కలిగి చదువుల లో ఉన్నత స్థానానికి చేరాలని ఆకాంక్షించారు. పాఠశాలకు 35 వేల రూపాయల విలువ గల ప్రింటర్ వైర్ లెస్ మైక్ అందించిన దాతలు హరీష్ కుమార్,సౌజన్య కుమార్, పత్తికొండ బద్రి గార్లను సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశారు.పాఠశాలకు వర్క్ అడ్జస్ట్మెంట్ కింద సేవలందించిన ఉపాధ్యాయుడు ప్రసన్న కుమార్ ను సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ మునీంద్ర, ఉపాధ్యాయులు గిరిజ, రామ మోహన్ విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు దగ్గుపాటి పురందరేశ్వరని కలిసిన మాజీ ఏఎంసి డైరెక్టర్ నాగిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి



**నాయుడుపేట, మేజర్ న్యూస్:** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పురంధరేశ్వరిని తెలుగుదేశం పార్టీ నేత, మాజీ ఏఎంసి డైరెక్టర్ నాగిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. మాజీ ఎమ్మెల్సీ రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు వాకాటి నారాయణరెడ్డి కుమార్తె వివాహ మహోత్సవం సందర్భంగా హైదరాబాదులోని వాకాటి నివాసానికి మంగళవారం విచ్చేసిన పురందరేశ్వరుని నాగిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు.

## ఘనంగా ప్రపంచ ధరిత్రి దినోత్సవం

**తొట్టంబేడు, మేజర్ న్యూస్:** మండలంలోని గుండేలిగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ప్రపంచ ధరిత్రి దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా పాఠశాల ఆవరణలో ఉన్న ముప్పై చెట్లకు క్యూఆర్ కోడ్‌లు సృష్టించి ట్యాగ్ ఏర్పాటు చేశారు. పాఠశాలకు వచ్చిన తల్లిదండ్రులు, సందర్శకులు ఈ క్యూఆర్ కోడ్ లను తమ ఫోన్ ద్వారా స్కాన్ చేసినపుడు ఆ చెట్టు యొక్క పూర్తి వివరాలు ప్రదర్శించబడతాయని ఈ సందర్భంగా ఉపాధ్యాయులు తెలియచేశారు. ప్రధానోపాధ్యాయులు ముని తిరుమలయ్య మొక్కల పెంపకం ప్రాధాన్యతను వివరించారు. సాంఘికశాస్త్ర ఉపాధ్యాయులు బి.చెంచయ్య ధరిత్రి దినోత్సవ సందర్భం, ఆవశ్యకతను విద్యార్థులకు వివరించారు. గణిత శాస్త్ర ఉపాధ్యాయులు కె.మునీశ్వర రెడ్డి కార్యక్రమానికి అవసరమైన క్యూఆర్ కోడ్ లను తయారు చేసి ట్యాగ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మస్తానయ్య, రమాదేవి, శ్రీకర్, జయసింహా, ఢిల్లీ బాబు, విద్యార్థులు పాల్గొన్నారు.



## నాయుడుపేట-తూర్పు కనుపూరు జాతీయ రహదారికి ఇరు వైపుల సర్వీస్ రోడ్డులు ఏర్పాటు చేయాలి

**నాయుడుపేట, మేజర్ న్యూస్:** నాయుడుపేట-తూర్పు కనుపూరు సాగరమాల 71 జాతీయ రహదారికి ఇరువైపులా సర్వీస్ రోడ్లు ఏర్పాటు చేయాలని కోరుతూ మంగళవారం నాయుడుపేట మున్సిపల్ వైస్ చైర్మన్ జలదంకి వెంకటకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో పలువు రైతులు నెల్లూరు ఎన్ హెచ్ పి డి ఎంకే చౌదరికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జలదంకి వెంకటకృష్ణారెడ్డి మాట్లాడారు. సాగరమాల రోడ్డు నిర్మాణం కొరకు భూముల సేకరణ సందర్భంగా తమ గ్రామాల వద్ద సర్వీసు రోడ్లు అండర్ పాసులు ఏర్పాటు చేస్తామని ఆర్డీవో తహసిల్దార్ పలువురు అధికారులు హామీ ఇచ్చి భూములు సేకరించారని తెలిపారు. కాగా ప్రస్తుతం తమ గ్రామాల వద్ద సర్వీస్ రోడ్లు అండర్పాస్ లో ఏర్పాటు చేయకపోవడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సాగరమాల రోడ్డుకిరువైపులా సర్వీస్ రోడ్లు అండర్పాసులు ఏర్పాటు చేయాలని తిరుపతి ఎంపీ మద్దెల గురుమూర్తికి వినతి పత్రం ఇచ్చి ఉన్నామని తెలిపారు. ఎంపీ మద్దెల గురుమూర్తి కేంద్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరిని కలసి సాగరమాల రోడ్డుకు ఇరువైపులా సర్వీస్ రోడ్లు,అండర్ పాసులు ఏర్పాటు చేయాలని విన్నవించారని తెలిపారు. కేంద్ర నితిన్ గట్కరి,ఎంపీ మద్దెల గురుమూర్తి ఆదేశాల మేరకు సాగరమాల జాతీయ రహదారికి ఇరువైపులా ఉన్న గ్రామాల వద్ద సర్వే నిర్వహించి సర్వీస్ రోడ్లు అండర్పాసులు ఏర్పాటుకు కృషి చేస్తామని ఎన్ హెచ్ పి డి ఎంకే చౌదరి హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సన్నారెడ్డి హరినాద్ రెడ్డి, వాకాటి సుధాకర్ రెడ్డి, జలదంకి మదన్ మోహన్ రెడ్డి, తంబిరెడ్డి సురేష్ రెడ్డి, చమతా రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



## కార్మిక వర్గ పోరాటయోధుడు కామ్రేడ్ లెనిన్




**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** కార్మిక వర్గ రాజ్య స్థాపన కోసం నిరంతరం పోరాడిన యోధుడు కామ్రేడ్ లెనిన్ అని సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శి రాయపనేని హరికృష్ణ చెప్పారు.మంగళవారం నారాయణపురం లోని ఐఎఫ్టియు కార్యాలయంలో లెనిన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా రాయపనేని హరికృష్ణ మాట్లాడుతూ ప్రపంచంలో ఎక్కడున్నా కార్మికులందరూ ఒక్కటేనని చెప్పారు. కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు ఒక ప్రాంతానికి, రాష్ట్రానికి, దేశానికి పరిమితం కాదని వివరించారు.కార్మిక వర్గం దోపిడీకి గురవుతూనే ఉందని బానిసలుగానే బ్రతకాల్సిన పరిస్థితిలను పెట్టుబడిదారులు కల్పిస్తున్నారని తెలియజేశారు. మార్క్స్,ఎంగెల్స్ కార్మిక వర్గ దోపిడీని ఈ ప్రపంచానికి వివరిస్తే దానిని ఎదుర్కోవడానికి ప్రణాళికాబద్ధంగా కార్మిక చైతన్యాన్ని ముందుకు నడిపిన యోధుడని చెప్పారు.ఆయన స్ఫూర్తితో కార్మిక వర్గం పోరాటాలకు ముందుకు సాగాలన్నారు.తిరుపతి నగర కార్యదర్శి పి.వెంకటరత్నం మాట్లాడుతూ కామ్రేడ్ లెనిన్ రాసిన రచనలు నేటికీ ప్రపంచంలో వామపక్ష, కార్మిక వర్గాల పోరాటాలకు స్ఫూర్తిని అందిస్తూనే ఉన్నాయని తెలియజేశారు.నేడు ప్రపంచ సామ్రాజ్యవాద,పెట్టుబడిదారీ వ్యవస్థలను ఎలా ఎదుర్కోవాలో లెనిన్ చాలా స్పష్టంగా తెలియజేశారన్నారు.అధ్యయనం, పోరాటం కలిపి ముందుకు సాగినప్పుడే పోరాటాలు విజయవంతం అవుతాయని ఇందుకు లెనిన్ రచనలు దోహదం చేస్తాయన్నారు.తన జీవితకాలంలో అనేక నిర్బంధాలు,దఫశ భహిష్కరణలకు గురైనా,తూటాల దెబ్బకు గురైన ఏనాడు లెనిన్ కార్మిక వర్గ చైతన్య కార్యక్రమాలను ఆపలేదని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు తిరుపతి కన్వీనర్ లోకేష్, నాయకులు మోహన్,సుబ్రహ్మణ్యం, సుజాత,నాగరత్న, నిర్మల, అరుణ కుమారి, జె.గంగాదేవి, పిఓడబ్ల్యు తిరుపతి జిల్లా కన్వీనర్ అరుణ, సానుభూతిపరులు అంకమ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు డ్రాయింగ్ పోటీలు

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి మండలం ఎర్రమరెడ్డిపల్లి గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ప్రగతి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో వ్యాస రచన. డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రగతి స్వచ్ఛంద సంస్థ కోఆర్డినేటర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ ధరిత్రి దినోత్సవంపై అవగాహన కలిగించారు. పట్టణాలే కాకుండా గ్రామీణ ప్రాంతాల్లో కూడా పర్యావరణంపై ప్రభావం చూపుతున్నదని రోజురోజుకు భూమి వేడెక్కి ఉష్ణోగ్రతలు పెరిగి వర్షాభావం ఏర్పడుచున్నదని తెలిపారు. కనుక విద్యార్థులు పర్యావరణంపై అవగాహన కలిగి ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా వదిలివేయాలని నిర్మూలించాలని కోరారు. విద్యార్థులకు బాలల సంఘాలకు డ్రాయింగ్ పోటీలు పర్యావరణం పై అవగాహన కొరకు నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు పర్యావరణం సంబంధించి పుస్తకాలు ప్రధానోపాధ్యాయురాలు పూజిత అందించారు. సిఆర్పి ధన శేఖర్. వాలంటీర్ తులసి రామ్. బాలల సంఘాలు ప్రతినిధులు. పాల్గొని మొక్కలు విరివిగా నాటుదామని ప్రతిజ్ఞ చేశారు.





## శ్రీకాళహస్తిలో 5 డొక్కా సీతమ్మ చలివేంద్రాలు ప్రారంభం

**శ్రీకాళహస్తి అర్బన్ మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణంలో ఐదు ప్రాంతాల్లో డొక్కా సీతమ్మ చలివేంద్ర కేంద్రాలు జనసేన పార్టీ ఇంచార్జ్ కోట వినుత చంద్రబాబు మంగళవారం ప్రారంభించారు. వేసవి ఎండ తీవ్రత దృష్ట్యా శ్రీకాళహస్తి పట్టణ ప్రజలకి దాహాన్ని తీర్చడానికి శ్రీకాళహస్తి నియోజకవర్గం జనసేన పార్టీ ఇంఛార్జి వినుత కోటా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో శ్రీకాళహస్తి పట్టణం లో 5 చోట్ల 1. రామసేతు వంతెన, 2. అగ్రహారం బాయ్స్ హై స్కూల్ , 3. పొన్నాలమ్మ గుడి, 4. కొత్త పేట కార్గిల్ సెంటర్ వద్ద, 5. విఎంసి సర్కిల్ చెన్నై రోడ్డు ) 5 చలి వేంద్రాలు డొక్కా సీతమ్మ చలి వేంద్రాలు పేరుతో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఐటీ కోఆర్డినేటర్ కావలి శివకుమార్, పట్టణ అధ్యక్షుడు తోట గణేష్, నాయకులు లక్ష్మి, రాజ్య లక్ష్మి, డుమ్ము రాయల్, గరిక సురేష్, తొట్టంబేడు ఇంఛార్జి పేట చంద్రశేఖర్, నాయకులు రిటైర్డ్ యం.ఆర్.ఓ.చంద్రశేఖర్ రావు, పేట చిరంజీవి, లక్ష్మణ్ యాదవ్, జ్యోతీ రామ్, రవి కుమార్ రెడ్డి, నితీష్, దినేష్, ఉదయ్, హేమంత్ గౌడ్, నవీన్, మని, సిద్దుల గారి ప్రసాద్, గోపి తదితరులు పాల్గొన్నారు.

## ఫాక్స్ లింక్ బస్సు ప్రమాద బాధితులకు పరామర్శ



**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గం రేణిగుంట మండలం మర్రిగుంట సర్కిల్ లో జరిగిన బస్సు ప్రమాద క్షత గాత్రులను కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి శ్రీకాళహస్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా దామోదరం రెడ్డి మాట్లాడుతూ రోడ్డుకు అడ్డంగా ఉన్నటువంటి ట్రాక్టర్లు తప్పించబోయి ప్రమాదానికి గురైన బస్సు నందు సుమారు 40 నుంచి 45 మంది గాయాలు పాలయ్యారు అని తెలిసి హుటాహుటిన బాలాజీ ఆసుపత్రి. అమర హాస్పిటల్ నందు క్షతగాత్రులను సందర్శించి అమరా హాస్పిటల్ నందు క్షతగాత్రులకు అందుతున్నటువంటి మెరుగైన వైద్యానికి అమర హాస్పిటల్ యాజమాన్యానికి ధన్యవాదాలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో రేణిగుంట మండల అధ్యక్షులు చెరుకు తోట రాహుల్, శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు సురేందర్ రెడ్డి, మునిరాజా, ఆంటోనీ, శ్రీకాళహస్తి మండల యువత అధ్యక్షులు నవీన్, రేణిగుంట మండల ఉపాధ్యక్షులు నరసింహ, నగేష్, తేజ రాయల్ తదితరులు పాల్గొన్నారు.

## ఊరి బడిని కాపాడండి



**పెళ్లకూరు మేజర్న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విద్యా శాఖ ఆదేశాలు మేరకు మోడల్ స్కూల్ పేరుతో ఒక పాఠశాల లోని విద్యార్థులను మరో పాఠశాలను కలపడం దారుణ మని మండలంలోని సి.యన్‌పేట, అర్థ మాల గ్రామనికి చెందిన విద్యార్థుల తల్లి తండ్రులు దారుణమంటున్నారు.మోడల్ స్కూల్‌ల పేరుతో 3,4,5 తరగతి విద్యార్థులను ఇతర పాఠశాలలో కలపడం వల్ల విద్యార్థులు రాక పోకలకు తీవ్ర ఇబ్బంది లు ఎదుర్కోవలిసి ఉంటుందని తెలియచేసారు. ఇప్పటికైనా జిల్లా స్థాయి అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

## గంగమ్మ దేవత కుంభాబిషేకంలో నూకతోటి రాజేష్

**బుచ్చినాయుడు కండ్రిగ మేజర్ న్యూస్:** మంగళవారం కాంచనపుత్తూరు గ్రామంలొ గురవయ్య అద్వర్యంలో జరిగిన గంగమ్మ దేవత కుంభాబిషేకం మహొత్సవానికి సత్యవేడు ఇంచార్జ్ నూకతోటి రాజేష్ మరియు ఉమ్మడి చిత్తూరు జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ వేలూరు రాకేష్ పాల్గొన్నారు ఈ సందర్భంగా రాజేష్ మరియు మణి నాయుడు మాట్లాడుతూ కాంచనపుత్తూరు గ్రామంలో గంగమ్మ కుంభాబిషేకం ఏర్పాట్లు చాలా బాగా చేసారు అని గంగమ్మ దేవత ఆశీర్వదాలు అందరిపైన ఉండాలని కోరుకున్నారు ఈ కార్యక్రమంలో భీరేంద్ర రాజు భాను ప్రకాష్ రెడ్డి మండల అధ్యక్షుడు కె. మణి నాయుడు మరియు రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, నియోజకవర్గం నాయకులు, వర్ధయపాళ్యం నాయకులు, మండల నాయకులు, కార్యకర్తలు, యువకులు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## వక్ఫ్ సవరణ చట్టాన్ని రద్దు చేయాలని ముస్లిం మైనార్టీ ర్యాలీ



నగరి మేజర్ న్యూస్ : కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం తీసుకుని వచ్చిన వక్ఫ్ బోర్డు సవరణ చట్టాన్ని రద్దు చేయాలని కోరుతూ నగరిలో ముస్లిం మైనారిటీ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ర్యాలీ నిరసన కార్యక్రమం జరిగింది. కేంద్రంలో బిజెపి మూడవసారి అధికారానికి వచ్చిన తర్వాత దేశంలో ఉన్న మైనార్టీలకు సొంతమైన వాగ్బార్డ్ ఆస్తులపై వక్ఫ్ సవరణ చట్టాన్ని తీసుకురావడానికి నిరసిస్తూ నగరిలో మైనార్టీసు మరియు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఓం శక్తి టెంపుల్ నుంచి అంబేద్కర్ స్టాచ్ వరకు ర్యాలీ కార్యక్రమం జరిగింది ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా వక్ సవరణ చట్టాన్ని రద్దు చేయాలని, ముస్లింలపై కేంద్ర ప్రభుత్వం మొండి వైఖరి నశించాలని , దేశంలో ఉన్న వక్ ఆస్తులు ముస్లింలకే సొంతమని భారత దేశమే మా దేశం అని నినాదాలతో దద్దరిల్లింది. ర్యాలీ అనంతరం మన రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి రాజ్యాంగాన్ని కాపాడాలని నినాదాలు చేశారు. అనంతరం మైనారిటీ సంఘం నాయకులు భాషా రఫీ అహ్మదా అధ్యక్షతన జరిగిన నిరసన కార్యక్రమంలో మత పెద్దలు మరియు సిపిఐ పార్టీ నగరి నియోజకవర్గ కార్యదర్శి కోదండయ్య పాల్గొని మాట్లాడారు.ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం ఈ చట్టాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నగరి చుట్టుపక్కల ఉన్న మసీదుల ముత్తువల్లిలు మరియు హాజరత్ మరియు మైనారిటీ నాయకులు రఫీ మజీద్ భాయ్ తమీన్ సిరావుద్దీన్ భాష జైల సైదలి ముబా అమీదు బాబు సత్తార్ తౌహీద్ జమాత్ నుంచి హర్షద్, రామతుల్లా, సిపిఐ పార్టీ పట్టణ కార్యదర్శి వేలన్ ప్రజా సంఘాల నాయకులు గజేంద్ర ముత్తు జేమ్స్ శేఖర్ సిపిఎం నుంచి పేరు మాల్, పెద్ద ఎత్తున ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం హాస్టల్ డే వేడుకలు

**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:** శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో హాస్టల్ డే వేడుకలు మంగళవారం వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ ఉమా ముఖ్య అతిథిగా విచ్చేసారు. ఆమె తన ప్రసంగంలో హాస్టల్ జీవితం అద్భుతమైన జ్ఞాపకాలతో నిండినదని, విద్య, అనుభవం, స్నేహబంధాలు ఇదే సమయంలో ఏర్పడతాయని తెలిపారు.హాస్టల్ జీవితం విద్యార్థుల స్వావలంబనకు, మానసిక బలానికి, స్నేహసంబంధాల పెంపుదలకుమంచి వేదిక అన్నారు.జీవితంలో అనేక సవాళ్లు ఎదురవుతాయనీ, అయితే ప్రతి అడుగులో జాగ్రత్తగా ధైర్యంగా పట్టుదలతో ముందుకెళితే తప్పకుండా వ్యక్తిగతంగా మరియు వృత్తిపరంగా విజయం సాధించవచ్చనీ చెప్పారు. రిజిస్ట్రార్ ప్రొఫెసర్ రజని మాట్లాడుతూ, హాస్టల్ అనేది విద్యార్థుల వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దే ప్రదేశంగా, పరస్పర గౌరవం, క్రమశిక్షణ, సమూహ జీవనాన్ని అలవర్చే స్థలంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. హాస్టళ్లను మరింత సౌకర్యవంతంగా, విద్యార్థులకు సురక్షితంగా మార్చేందుకు విశ్వవిద్యాలయం కృషి చేస్తోందని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్ విజయానికి హాస్టల్ జీవితం పునాది వంటిదని తెలిపారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన వార్డెన్ ప్రొఫెసర్ సావిత్రి మాట్లాడుతూ, హాస్టల్ విద్యార్థులందరూ ఒక కుటుంబ సభ్యులలా ఉండేలా, సౌహార్ద వాతావరణాన్ని కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తున్నామన్నారు. విద్యార్థులు రూపొందించిన సాంస్కృతిక కార్యక్రమాలు అద్భుతంగా సాగాయి. నృత్యం, సంగీతం, నాటికలు వంటి ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. వివిధ పోటీల్లో గెలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. విశ్వవిద్యాలయ విద్యార్థులు ఈ కార్యక్రమాన్ని ఎంతో ఉత్సాహంగా ఆస్వాదించారు. హాస్టల్ డే వేడుకలు అందరికీ మధురానుభూతిని కలిగించాయి.





## శ్రీకాళహస్తి ఏపీ సీడ్స్‌ను సందర్శించిన విత్తనాభివృద్ధి సంస్థ ఛైర్మెన్ సుబ్బారెడ్డి



**శీకాళహస్తి మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ సుబ్బారెడ్డి శ్రీకాళహస్తి దేవస్థానం స్వామీ అమ్మవార్ల దర్శనం చేసుకున్నా అనంతరం శ్రీకాళహస్తి ఏపీ సీడ్స్ సంస్థను సందర్శించారు. సంస్థ యొక్క స్థితిగతులను గురించి అధికారులను అడిగి తెలుసున్నారు. ఆసమయంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ రంగినేని చెంచయ్య నాయుడు. బిజెపి జిల్లా కార్యదర్శి అసెంబ్లీ పార్టీ కో – కన్వీనర్ మేళాగారం సుబ్రమణ్యం రెడ్డిలు ఛైర్మన్ మన్నే సుబ్బారెడ్డికీ సంస్థ కార్మికులకు ఎక్కువ పనిదినాలు కల్పించుటకు సంస్థను బాగా అభివృద్ధి చేయాలని, రైతులకు సకాలంలో నాణ్యమైన అన్నిరకాలు విత్తనాలు అందించాలని, సంస్థ అభివృద్ధి కోసం రైతులను భాగస్వామ్యం చేయడానికి అధికారులు కృషి చేయాలని చెంచయ్య నాయుడు తెలిపారు. అనంతరం కార్మిక సంఘం నాయకులు నాంబాకు ఈశ్వర్ రెడ్డి, పరుకూరు మునెయ్య, గురవయ్య, మోహన్ రెడ్డి కలసి వినతి పత్రాన్ని అందించారు. ఛైర్మెన్ సానుకూలంగా స్పందించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సంస్థ అభివృద్ధి కోసం, రైతులకు మరియు కార్మికులకు తగు న్యాయం కోసం కృషి చేస్తామని కార్మికులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రంగినేని చెంచయ్య నాయుడు, బిజెపి జిల్లా కార్యదర్శి, అసెంబ్లీ పార్టీ కో – కన్వీనర్ మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, సంఘ నేతలు నాంబాకు ఈశ్వర్ రెడ్డి, పరుకూరు మునెయ్య, గురవయ్య, మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పదోన్నతులు కల్పించండి : డిఆర్ఓతో వీఆర్ఏలు

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి. తొట్టంబేడు మండలాలు విఆర్ఏలు పదోన్నతులు కల్పించాలని గ్రామ రెవెన్యూ సహాయకులు తిరుపతి జిల్లా రెవిన్యూ డివిజనల్ అధికారి బి.రామమోహన్ ను కలిశారు. ఈ సందర్భంగా వీఆర్ఏలు మాట్లాడుతూ.. ఉమ్మడి తిరుపతి రెవిన్యూ డివిజిన్ పరిధిలోని అర్హులైన గ్రామ రెవెన్యూ సహాయకులకు ఆఫీస్ సబార్డి నేట్ /వాచ్మెన్ ప్రమోషన్ విషయమై ఇంత వరకు నిర్ణయం తీసుకోలేదని మనవి చేస్తూ తొందరగా అర్హులైన వీఆర్ఏ లు సీనియా రిటీ లిస్టు తయారు చేసి డివిజన్ పరిధిలో గల మండలాలకు పబ్లిష్ చేయాలని కోరడమైనదని తెలిపారు. డిఆర్ఓ స్పందిస్తూ తొరలో సీనియారిటీ లిస్టు మండలాలకు పంపుతామని హామీ ఇవ్వండం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా నాయకులు వై. లక్ష్మణ్, సాంబయ్య, అంకయ్య, నాగరాజు, బాబు, తదితర వీఆర్ఏలు పాల్గొన్నారు.



## విద్యార్థులకు అభినందనలు

**గూడూరు, మేజర్‌న్యూస్:** ఐఎన్‌టిఎస్‌ఓ ఒలంపియాడ్ పరీక్షల్లో ప్రతిభ కనబరిచి బహుమతులు సాధించిన విద్యార్థులకు పాఠశాల ప్రాంగణంలో అభినందన సభ నిర్వహించారు. మంగళవారం నిర్వహించి న కార్యక్రమంలో ఆరవ తరగతి చదువు తున్న శ్రేష్టరెడ్డి ప్రథమ బహుమతి లాప్ టాప్ సాధించగా, మూడవ తరగతి చదువుతున్న తుథి శ్రీ, ఏడవ తరగతి చదువుతున్ననందకిషోర్ రెడ్డి అనే విద్యార్థులు ద్వితీయ బహుమతిగా ట్యాబ్ సాధించారు. 162 మంది విద్యార్థులు గోల్డ్ మెడల్, మెరిట్ సర్టిఫికేట్ల ను, మిగిలిన 62 మంది విద్యార్థులు కన్సోలేషన్ బహుమతులు పొందారు. ఈ బహుమతులను మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, పాఠశాల ఏజీఎం ఎన్ శ్రీకాంత్ చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు. పాఠశాల కోట శ్రీనివాసులు పాఠశాల డీన్లు శ్రీహరి బాబు, హరి బ్రహ్మ యాదవ్, గాంధీ, ఒలంపియాడ్ ఇంచార్జిలు మల్లి సింగ్, సాయి చందన, ప్రైమరీ ఇంచార్జ్ చందన, ప్రీప్రైమరీ ఇంచార్జ్ కిరణ్మయి, ఉపాధ్యాయబృందం పాల్గొన్నారు.



## అనువర్తనాలపై ప్రయోగాత్మక శిక్షణా సదస్సు

**కోట, మేజర్ న్యూస్:** కోట మండలం విద్యానగర్ లోని ఇంజనీరింగ్ కళాశాలంగా బి టెక్ తృతీయ సంవత్సరం అభ్య సిస్తున్న ఈసిఈ విద్యార్థులకు అడ్వాన్సుడ్ డ్రైవ్ అసిస్టెంట్ సిస్టమ్ ఎ ప్రాక్టికల్ వర్క్ షాప్ ఆన్ రాడార్, అడార్, ఎఫ్.పి. జి.ఎ ప్రాణం. బేస్డ్ ప్రాసెసింగ్" పై ఒక రోజు ప్రయోగాత్మ కీ శిక్షతా కార్యక్రవం ప్రారంభము అయినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యన్ ఐ టీ సూరత్ కళలోని ప్రొఏసర్ గా పని చేస్తున్న డా. షాషా ప్రయతి టెక్నాలజీ ఆర్ అండి డి. హెడ్‌గా పని చెస్తున్న వందన గా విచ్చేస్త్రార కళాశాల సంచాలకులు డా.వి. విజయ కుమార్ రెడ్డి, అబంగా-ధిపతి డా యరినా ధరిట్టగాలు, రిసోర్స్ వర్సన్ డా. శ్రీమరి జ్యోతి ప్రజ్వలన చేసి కార్య క్రమాన్ని ప్రారంభించారు. ఈ సదస్సులో రసోర్స్ పర్సన్ శ్రీహరి ఆవుప రాజుక్, అడార్ లశ్రీ 6వగావన కల్పించి, కిట్స్‌తో అనుసంధానించి, డ్రైవర్ లెస్ వెహికల్స్ న అదిధంగా నియంత్రణ చేయు విధానాన్ని ప్రయోగాత్మకు గా విద్యా ర్థులకు వివరిం చారు. డై అభిరుచి కల్గించడం ద్వారా, 2 టు వంటి వక్కల్సిం పిల్లలకు వారు తమ ఉన్నత చదువులం రాకి ఇంజనీరింగ్ మరియు వాటి 6నుమానా ల పని విధానాన్ని , అభ్యసించి, డిఫెన్స్ సిస్టెమ్స్ ఉద్యోగాలు పొందవచ్చాన్నారు.




## ప్రకృతి వ్యవసాయ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించండి

**కుప్పం, మేజర్‌న్యూస్:** ప్రకృతి వ్యవసాయ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని సిఐటియు చిత్తూర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నేచురల్ పార్మింగ్ వర్కర్స్ యూనియన్ వారు కుప్పం పట్టణంలోని మండల అభివృద్ధి కార్యాలయ ఆవరణలో ఫ్లెక్సీలు చేతబట్టి నిరసన తెలిపారు. వారు మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం లో పనిచేస్తున్న సిబ్బందికి గత 12 నెలల వేతనాలు అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. వీటిపై ప్రభుత్వం వెంటనే స్పందించి 2023 నుండి బకాయి పడ్డ వేతనాలను చెల్లించడంతోపాటు భవిష్యత్తులో ప్రతినెల సక్రమంగా వేతనాలు అందేలా చర్యలు చేపట్టాలని, ఐసిఆర్‌పిలకు, ఎల్‌టులకు జీతాలు ఇవ్వాలని, పదోన్నతులు కల్పించాలని, వ్యవసాయ కేంద్రాలలో పనిచేస్తున్న క్రింది స్థాయి సిబ్బంది అనారోగ్య పాలై ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందని, కావున ప్రకృతి వ్యవసాయ ఉద్యోగులకు ఆరోగ్య భీమా సౌకర్యాన్ని కల్పించాలని కోరారు. నిరసన అనంతరం తమ సమస్యలకు పరిష్కారం కోరుతూ కడా పీడి వికాస్ మరమ్మాత్‌కు వినతి పత్రాన్ని అందించినట్లు తెలిపారు.




## వరల్డ్ ఎర్త్ డే సందర్భంగా అవగాహన

**ఏర్పేడు, మేజర్‌న్యూస్:** ఏర్పేడు మండలం పాపానాయుడుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రగతి స్వచ్ఛంద సంస్థ వరల్డ్ ఎర్త్ డే సందర్భంగా అవగాహన కార్యక్రమం విద్యార్థులకు నిర్వహించారు. జిల్లా పరిషత్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు సునీత మాట్లాడుతూ విద్యార్థులు పర్యావరణం పైన వాతావరణం కాలుష్యం పైన అవగాహన కలిగి ఉండి చెట్ల పంపకం చేపట్టాలని పిలుపునిచ్చారు. ప్రగతి స్వచ్ఛంద సంస్థ మండల కోఆర్డినేటర్ సుభాష్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో పర్యావరణాన్ని కాపాడే బాధ్యత మన అందరి పైన ఉందని చెట్ల పెంపకం విరివిగా చేపట్టాలని ఈ సందర్భంగా విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయురాలు స్వప్న, ప్రగతి స్వచ్ఛంద సంస్థ ఎం.ఐ.ఎస్ కోఆర్డినేటర్ మంజుష, సిబ్బంది సుమలత, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



# ప్రజాస్వామ్యంలో నాల్గవ స్థంభం మీడియా

**ఈ సంవత్సరం మెరిట్ సాధించిన జర్నలిస్ట్‌ల పిల్లలకు రూ.2 లక్షల ఆర్థిక సహాయం**

**రాష్ట్ర రవాణా, చిత్తూరు జిల్లా ఇంచార్జ్ మంత్రి మండిపల్లి రాం ప్రసాద్ రెడ్డి**

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** ప్రజాస్వామ్యంలో నాల్గవ స్థంభం మీడియా అని, సమాజాన్ని ముందుకు తీసుకువెళ్ళే మార్గదర్శకులుగా భాద్యతతో పని చేయాలని రాష్ట్ర రవాణా శాఖ, జిల్లా ఇంచార్జ్ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం జెడ్పి సమావేశ మందిరంలో ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ చిత్తూరు జిల్లా శాఖ నాల్గవ మహా సభలు నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర రవాణా శాఖ జిల్లా ఇంచార్జ్ మంత్రితో పాటు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, చిత్తూరు, పూతలపట్టు శాసన సభ్యులు గురజాల జగన్మోహన్, కె. మురళి మోహన్, ఏపిడబ్ల్యూజెఎఫ్ రాష్ట్ర ప్రెసిడెంట్ వెంకట రావ్, జనరల్ సెక్రటరీ ఆంజనేయులు, రాష్ట్ర నాయకులు జయరాజ్,జిల్లా అధ్యక్షులు బి.ప్రకాష్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.సలీంభాష, ఏపిబిజెఏ ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులు చాలా జయచంద్ర, జిల్లా ప్రధాన కార్యదర్శి సి.నీరజాక్షులు పాల్గొన్నారు. జిల్లా ఇంచార్జ్ మంత్రి మాట్లాడుతూ మీడియా వృత్తి చాలా మహోన్నతమైన వృత్తి అని, చాలా మంది కార్గిల్ లాంటి క్లిష్ట పరిస్థితులలో ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి వాస్తవాలను వెలుగులోకి తీసుకువచ్చారన్నారు. లాభాపేక్ష లేకుండా సమాజం పట్ల అవగాహన కలిగి, ప్రేమతో సేవలందిస్తున్నారన్నారు. సమాజాన్ని ముందుకు నడిపించడంలో మార్గదర్శకులుగా ఉండాలని సూచించారు. ఈ సంవత్సరం మెరిట్ సాధించిన జర్నలిస్ట్ ల పిల్లలకు తన వంతు సహాయంగా రూ.2 లక్షల ఆర్థిక సహాయం అందిస్తానని హామీ ఇచ్చారు. వార్తలు ప్రచురించే ముందు క్షుణ్ణంగా పరిశీలించి వాస్తవాలను వెలుగులోకి తెచ్చేలా వార్తా ప్రసారాలు ఉంటే ప్రజలలో విశ్వసనీయత పేరుగుతుందన్నారు. సమాజ శ్రేయస్సు కోసం ప్రభుత్వంతో కలసి పని చేయాలని కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాత్రికేయులకు గృహ నిర్మాణం, హెల్త్ కార్డులను సమకూరుస్తున్నారని, మరిన్ని సంక్షేమ కార్యక్రమాలను పాత్రికేయులకు అందించడంలో ప్రభుత్వం ముందుంటుందన్నారు. అనంతరం చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ మాట్లాడుతూ పాత్రికేయులు ఒత్తిడులు లేకుండా పూర్తి స్వేచ్ఛతో పని చేయాలని, ఖచ్చితమైన సమాచారంతో వాస్తవాలను ప్రజల ముందుంచాలని తెలిపారు. సామాన్య ప్రజలు సమాచారం కొరకు వార్తా పత్రికలు, న్యూస్‌ఛానల్స్‌ను ఆశ్రయిస్తుంటారని, పూర్తి సమాచారంతో వార్తా ప్రసారాలు చేయాలని కోరారు. చిత్తూరు శాసన సభ్యులు మాట్లాడుతూ సమాజంలో జరిగే విషయాలను వాస్తవంగా ప్రచురించడం ద్వారా పాత్రికేయుల విలువలు పెరుగుతాయని, నియోజకవర్గంలో సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే సాధ్యమైనంత వరకు పరిష్కరించడానికి కృషి చేస్తానన్నారు. నియోజకవర్గంలోని జర్నలిస్ట్‌లకు గృహాల మంజూరు విషయాన్ని అసెంబ్లీలో ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళతానన్నారు. పూతలపట్టు ఎంఎల్ఏ మాట్లాడుతూ సమాజాన్ని మేల్కొల్పడంలో పత్రికా రంగం ముందుండాలని, సమాజంలోని వాస్తవ పరిస్థితులను ప్రజలకు వివరించి వారిని చైతన్య పరచాలన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా చిత్తూరు శాసన సభ్యులు తన సొంత నిధులతో 400మంది పాత్రికేయుల హెల్త్ ఇన్సూరెన్స్‌కు సంబంధించిన మొత్తం రూ.5,20,000కు సంబంధించిన మెగా చెక్కును పాత్రికేయులకు అందజేశారు.



## ప్రభుత్వ భూములు జోలుకొస్తే కఠిన చర్యలు : తహసీల్దార్

**తొట్టంబేడు మేజర్‌న్యూస్:** మండలంలోని చిట్టత్తూరు గ్రామంలో డీకేటి భూములు 1505 ఎకరములు ఉన్నవి. ఈ భూములు గతంలో స్థానికులకు కాకుండా స్థానికేతర్లైన, తిరుత్తని, శ్రీకాళహస్తి, తిరుపతి, నెల్లూరు, చెన్నై, ఇతర ప్రాంతాల వారికి అంగడిలో సరుకులను అమ్మేసినట్టు అమ్మేసిన గత ప్రభుత్వం చిట్టత్తూరు రెవెన్యూ లెక్క దాఖలా సర్వే నెంబర్ 40/1లో 4.12 ప్రభుత్వ రికార్డులు మేరకు కాలవ పొరంబోకు భూమిగా రెవెన్యూ రికార్డులలో నమోదు కాబడి ఉన్నది. ఈ భూమిని గత ప్రభుత్వం వైయస్సార్సీపి అధికారంలో ఉన్నప్పుడు 1 ఎ. 1 బి,1 సి. రికార్డులను తారుమారు చేసి ఇష్టం వచ్చినట్టు నచ్చిన వారి పేర్లతో మార్చుకోవడం జరిగింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, అరాచకాలను, అక్రమార్కులను అడ్డుకట్ట వేయవలసిందిగా ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ఆదేశాలు ఇవ్వడంతో గత నెల 12వ తేదీన ఈ భూమిలో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడం జరిగింది, ఈ భూమిని కొనుగోలు చేసిన యజమానులు తాసిల్దార్ ఆదేశాలను ఖాతారు చేయకుండా గవర్నమెంట్ ఉద్యోగస్తుల కావడం వలన మేము ఎవరికీ భయపడం, అని బోర్డులను తీసివేయడం జరిగింది. బోర్డులు తీసిన విషయం ఎమ్మెల్యే దృష్టికి వెళ్లడంతో వెంటనే తొట్టంబేడు తాహశీల్దార్ కు చరవాణిలో సంభాషించి ఈ భూమిని వెంటనే ఖాళీ చేయవలసిందిగా తాహశీల్దార్ కు సూచనలు ఇవ్వడం జరిగింది. వెంటనే స్పందించిన తాహశీల్దార్ హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడం జరిగింది. తాహసిల్దార్ ఆదేశాలను అనుసరిస్తారా అడ్డదిడ్డంగా వ్యవహరిస్తే ఆక్రమార్కులదే బాధ్యత. అదేవిధంగా చిట్టత్తూరు రెవెన్యూ లెక్క దాఖలు సర్వేనెంబర్ 38/లో 7, 8, 9, 14, 17లలో 6.71 భూమి ఆర్డిఓ కోర్టులో కేసు తీర్పు వచ్చేంత వరకు ఈ భూమిలోకి ఎవరు ప్రవేశించకుండా చూడాలని అలా ప్రవేశించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరిస్తూ బోర్డులు ఏర్పాటు చేశారు.



## వంద అడుగుల రోడ్డుకు ఏర్పాట్లు

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** చిత్తూరు నగరంలో జరుగుతున్న రహదారుల విస్తరణ, అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, ఎమ్మెల్యే గురజాల జగన్‌మోహన్ మంగళవారం సాయంత్రం పరిశీలించారు. ప్రధానంగా గిరింపేట నుండి కొత్త కలెక్టరేట్ వరకు రహదారి విస్తరణ పనుల్లో భాగంగా దుర్గమ్మ గుడి నుండి కలెక్టరేట్ వరకు వంద అడుగుల వెడల్పుతో రోడ్డు నిర్మాణానికి సంబంధించి స్థల పరిశీలన చేశారు. సైక్లింగ్, వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయడంపై చర్చించారు. రోడ్డు విస్తరణకు సంబంధించి మాస్టర్ ప్లాన్, వాస్తవంగా అందుబాటులో ఉన్న భూమి తదితర విషయాలపై సంబంధిత అధికారులతో చర్చించారు. ఏ ప్రాంతంలో ఎంత స్థలం అందుబాటులో ఉంది, ఇంకా ఎంత కావాలి అనే అంశాలపై సమగ్రంగా నివేదిక తయారు చేసి సమర్పించాలన్నారు. నగరంలో జరుగుతున్న రహదారి విస్తరణ అభివృద్ధి పనులు వేగంగా చేపట్టాలని ఈ సందర్భంగా కలెక్టర్, ఎమ్మెల్యే సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇప్పటివరకు జరిగే చేపట్టిన విస్తరణ పనులపై అధికారులతో సమీక్షించారు. జిల్లా కలెక్టర్ వెంట కమిషనర్ పి నరసింహ ప్రసాద్, ఎసీపీ నాగేంద్ర, నేషనల్ హైవే, ఆర్ అండ్ బీ అధికారులు వెంట ఉన్నారు.

